## నిఫ్టీ, సెన్సెక్స్ సరికొత్త రికార్డు

మొదటిసారిగా 76000 మార్క్ సెన్సెక్స్



న్యూఢిల్లీ,మే27: సోమవారం స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.27 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 75,552 వద్ద ట్రేడ్ అవ్వగా.. నిఫ్టీ 46 పాయింట్లు లాభంతో 23,003వద్ద ఉంది. ఇక డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.09 వద్ద ప్రారంభమైంది. సోమవారం ఇంట్రాడే మిగతా 2లో..

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## యాథాతథంగా గ్రూప్ వన్ పరీక్ష..




హైదరాబాద్,మే27: తెలంగాణ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను వాయిదా వేసే అవశం లేదని స్పష్టం చేసింది టీఎస్పీఎస్సీ. పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు అధికారులు. జూన్ 9న పరీక్ష నిర్వహించేందుకు జూన్ 1 నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం, 28 మే 2024 సంపుటి: 17 సంచిక: 76 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 2వేల మంది సజీవసమాధి

**పాపువా న్యూగినీలో కొండచరియలు విరిగిన ఘటన..**

**200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విరిగిపడ్డ కొండచరియలు**



ఎంగా ప్రావిన్స్,మే27: పాపువా న్యూగినీలో ఈ నెల 24న ఎంగా ప్రావిన్స్ లోని యంబాలి గ్రామంపై మౌంట్ ముంగాల కొండచరియలు విరిగిపడ్డాయి. తొలిరోజు సుమారు 100 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. కానీ.. ఆదివారానికి మృతుల సంఖ్య 670కి చేరినట్లు వెల్లడించారు. తాజాగా.. కొండచరియలు విరిగిపడిన ఘటనలో 2 వేల మంది సజీవ సమాధి అయినట్లు పాపువా న్యూగినియా దేశ జాతీయ విపత్తు సంస్థ పోర్ట్ మోరెస్బీలో ఉన్న ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి తెలిపింది. సుమారు 200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కొండచరియలు విరిగిపడగా.. ఇళ్లు, పంటలు ధ్వంసమయ్యాయి. 8 మీటర్ల ఎత్తున శిథిలాలు కుప్పకూలాయి. కొండచరియలు విరిగిపడిన సమయంలో ప్రజలు నిద్రలో మిగతా 12లో..

# ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

ట్యాంక్‌బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్

ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు.. హస్తకళా ప్రదర్శనలు

అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,మే: తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయబోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో మిగతా 2లో..



# మారనున్న రాష్ట్ర అధికారిక చిహ్నం

చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చ



హైదరాబాద్,మే27: రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను కూడా మార్చాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. అలాగే రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన జయజయహేకు పచ్చజెండా ఊపారు. అలాగే రాష్ట్ర చిహ్నం కూడా తెలంగాణ కు అద్దంపట్టేలా ఉండాలని ఆకాక్షించారు. ఈ క్రమంలో దానిని మార్చాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు.టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మిగతా 2లో..

## విచారణకు సహకరిస్తా..

**మే 31న పోలీసుల ఎదుట హాజరవుతా**

**కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ**



న్యూఢిల్లీ,మే27: తన సెక్స్ టేపులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు తనపై లైంగిక వేధింపుల కేసుల నేపథ్యంలో కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మిగతా 2లో..

# తీరం దాటిన రెమాల్

**బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బీభత్సం**

**తీరందాటే సమయంలో తుపాను ఈదురుగాలులతో బీభత్సం**



తుఫాను ధాటికి బెంగాల్‌లో ఇద్దరు మృతి

ఈదురుగాలుల ధాటికి వణికిన బెంగాల్, బంగ్లా తీరాలు

విరిగి పడ్డ విద్యుత్ స్తంభాలు.. నిలిచిన విద్యుత్ సరఫరా

భారీ వర్షాలతో నీటమునిగిన అనేక ప్రాంతాలు

సహాయక చర్యల్లో నిమగ్నమైన విపత్తు నిర్వహణ బృందాలు

కోల్‌కతా,మే27: రెమాల్ తుపాను తీరం దాటింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో తీరం దాటినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తీరందాటే సమయంలో తుపాను ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. 135 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలుల ధాటికి బెంగాల్, బంగ్లా తీరాలు వణికిపోయాయి. అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. తుపాను ప్రభావంతో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందుగానే తీరప్రాంతాల నుంచి సుమారు లక్షమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుపాను కారణంగా బంగ్లాదేశ్ లో ఇద్దరు మరణించారు. తీర ప్రాంతాల్లో భారీగా వరదలు మిగతా 2లో..

# పోలింగ్ ప్రశాంతం..

ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్

పోలింగ్ కేంద్రాల్లో బారులుతీరిన గ్రాడ్యుయేట్లు

సూర్యాపేటలో ఓటేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి




వరంగల్,మే27: తెలంగాణలో వరంగల్ – నల్గొండ–ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరిగింది. బరిలో 52 మంది అభ్యర్థులు ఉండగా.. మూడు పార్టీల మధ్య ప్రధాన పోటీ జరిగింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ 49.53 శాతం పోలింగ్ నమోదైంది. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మిగతా స్టేట్ రౌండప్ లో

**ఖమ్మం - వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటలకు ముగిసింది. 4గంటల్లోపు క్యూలైన్లో నిల్చున్నవారికి ఓటేసేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. సమారు 60శాతం దాకా పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2గంటల వరకు 49.53శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఈ ఉపఎన్నిక ఫలితం జూన్ 5వ తేదీన వెల్లడవుతాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ సెగ్మెంట్లలోని 605 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దాంతో ఆ నియోజకవర్గానికి నేడు ఉపఎన్నికను నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో దిగారు. అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్న సంగతి తెలిసిందే.**

## ఎన్నికల కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

రాష్ట్ర అధికారులకు కేంద్ర ఈసీ ఆదేశాలు



హైదరాబాద్,మే27: ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 4న ఓట్ల మిగతా 2లో..

## అమెరికాలో రాలిన మరో విద్యాకుసుమం

రోడ్డుప్రమాదంలో యాదాద్రికి చెందిన యువతి మృతి

హైదరాబాద్,మే: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్న తెలుగు విద్యార్థులు ఇటీవల పలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా, ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువతి అక్కడ రోడ్డు మిగతా 2లో..

# అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

**ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అమల్లోకి**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

రాహుల్‌గాంధీ బహిరంగ సభలో కూలిన స్టేజీ

తప్పిన ప్రమాదం.. ఊపిరిపీల్చుకున్న నేతలు



పాట్నా,మే27: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వం రాబోతోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అగ్నివీర్ పథకాన్ని అంతం చేస్తామని పేర్కొన్నారు. మిగతా 2లో..

## మాజీమంత్రి యెర్నేని సీతాదేవి కన్నుమూత

**గుండెపోటుతో హైదరాబాద్‌లో మృతి**

**సంతాపం తెలిపిన చంద్రబాబు తదితరులు**

హైదరాబాద్,మే27: మాజీ మంత్రి, విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమవారం ఉదయం గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు. సీతాదేవి స్వస్థలం ఏపీలోని కైకలూరు మండలం కోదూరు. ముదినేపల్లి నుంచి తెదేపా తరఫున ఆమె రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో మిగతా 12లో..



## ఇంత దారుణం తరువాత ఇప్పుడు చర్యలా

**ఇంతకాలం ఎందుకు చర్యలకు దిగలేదు**

**గేమింగ్ జోన్ అగ్నిప్రమాదంపై హైకోర్టు ఆగ్రహం**



గాంధీనగర్,మే: గుజరాత్‌లోని రాజ్‌కోట్ వీడియో గేమ్‌జోన్ అగ్ని ప్రమాద ఘటనలో 28 మంది ఆహుతైన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది. అందులో చిన్నారులు ఉండటం, వారంతా గుర్తించలేనివిధంగా కాలిపోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక మునిసిపల్ అధికారుల తీరుపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత చర్యలు చేపడతామని చెబుతోన్న మిగతా 12లో..

## నా ఫోన్ కూడా ట్యాప్‌చేశారు

**నా ఓటమికి కేసీఆర్ కారణం**

**కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ జువ్వాడి**



కరీంనగర్,మే: కోరుట్ల కాంగ్రెస్ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో తన ఓటమికి కేసీఆరే కారణమన్నారు. ఎమ్మెల్యేగా కల్వకుంట్ల సంజయ్ గెలుపులో ఆయన ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎన్నికల మిగతా 12లో..

# సంపాదకీయం

## విభజనతో సాధించిందేమిటి ...?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తీసుకుంటే శూన్యమనే చెప్పాలి. రెండుగా విడిపోయిన రాష్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పడింది. ఇరు రాష్ట్రాల్లో కొత్తంగా ఇద్దరేసి ఇసెంలు ఏర్పడడం మినహా ఒరిగేందేమీ లేదు. దీనికితోడు రెండు రాష్ట్రాల్లో అవినీతి విపరీతంగా పెరిగి ప్రజలకు భారంగా మారింది. తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేశారు. ఇకపోతే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తి కావస్తున్నా ..కేంద్రం ఒక్కటంటే ఒక్క హామీని గట్టిగా నెరవేర్చలేదు. సరికదా లక్షల కోట్లు ఇచ్చామని లెక్కలు చెబుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రలను తమ రాజకీయ, ఆర్థిక వనరుగా ఇరు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు ఉపయోగించుకున్నారు. వారు మత్రమే ఆర్థికంగా బాగు పడ్డారు. ప్రజలు చితికి పోయారు. రాష్ట్రాలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇదీ విభజన గురించి క్లుప్తంగా చెప్పుకుంటే వచ్చే..సమాధానం. ఇకపోతే రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా పూర్తి కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయా లను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండింగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించు కోవాల్సి ఉన్నా ఇరు రాష్ట్రాల సిఎంలు పక్కన పెట్టేశారు. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్రానికి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. అమరావతి నిర్మాణం జరిగివుంటే రాజధాని సమస్య తీరేది. ప్రజలకు కడా స్పష్టత వచ్చివుండేది. రాజధాని కూడా అభివృద్ధి జరిగితే ఉపధా, ఉద్యోగావకాశాలు వచ్చివుండేవి. కానీ అలా జరగలేదు. గత పదేళ్లుగా అమరావతిపై నాన్చవేత ధోరణితో కాలక్షేపం చేశారు. అమరావతి కాకుండా జగన్ తనహయాంలో మూడు రాజధానులు అంటూ కొత్త చర్చ తెచ్చారు. దీంతో అసలు రాజధాని అన్నది లేకుండా పోయింది. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది. ఇవన్నీ తీరని సమస్యలు అయితే..కేంద్రం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. ఇరు రాష్ట్రాల సిఎంలను గుప్పిట్లో పెట్టుకుని మోడీ తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చారు. విబజన హామీలను తుంగలో తొక్కారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ప్రత్యేకహోదా అన్ని మంటకలిశాయి. వాటిపై ఎక్కడా ప్రస్తావన లేదు. మొన్నటి ఎన్నికల్లో కూడా ఈ అంవాలను ప్రస్తావించలేకపోయారు. ఇలా కేంద్రం తీరుతో ఇరు తెలుగు రాష్ట్రాలు కూడా భారీ నష్టపోయాయి. ఇటు సిఎంలు, అటు ప్రధాని తీరు వల్ల రాజకీయ లక్ష్యం నెరవేరింది తప్ప..ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. ప్రాంతీయ పార్టీలను పెట్టుకున్న కెసిఆర్, జగన్ కుటుంబాలు బాగు పడ్డాయి.. వారిని నమ్ముకున్న నేతలు, అనుయాయులు బాగు పడ్డారు. కానీ రెండు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఘోరంగా మోసపోయారు. విభజనతో ఏమి సాధించామో చెప్పుకోలేని వైఫల్యాలను మూటకట్టు కున్నాం.

## మారనున్న రాష్ట్ర అధికారిక చిహ్నం

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు. ఈ క్రమంలో త్వరలోనే అంటే జూన్ రెండు నాటికి రాష్ట్ర చిహ్నం అధికారికంగా ఖరారు అయ్యే అవకాశం ఉంది.

## ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్లు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతోపాటు నగరంలోని పేరొందిన హోటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.



## విచారణకు సహకరిస్తా..

మొదటిపేజీ తరువాయి..

దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.. దాదాపు అతను దేశం విడిచి వెళ్లి నెల దాటిపోయింది. అయితే.. తాజాగా కీలక కథనం బయటికొచ్చింది. మే 31న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు హాజరుకానున్నట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. 'నన్ను తప్పుపట్టవద్దు, 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతాను, సహకరిస్తాను. న్యాయవ్యవస్థను నమ్ముతాను, ఇవి నాపై తప్పుడు కేసులు. చట్టాన్ని నమ్ముతున్నాను' అని ఓ మీడియాతో చెప్పినట్లు సమాచారం.జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు అయిన 33 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణ.. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన పలు సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పలువురి మహిళలను లైంగికంగా వేధించిన పలు వీడియోలు బయటకు రావడంతో ఏప్రిల్ 26న అతను దేశం విడిచి వెళ్లిపోయాడు. కాగా.. ఈ ఆరోపణలను రేవణ్ణ 'రాజకీయ కుట్ర' అని పేర్కొన్నాడు. తాను డిప్రెషన్ లో ఉన్నానని.. తన ఆచూకీ చెప్పనందుకు పార్టీ కార్యకర్తలకు ప్రజ్వల్ రేవణ్ణ క్షమాపణలు చెప్పారు. ప్రజ్వల్ విదేశాలకు పరారై నెల రోజులైంది. ఇప్పటి వరకు అతని ఆచూకీని స్పెషల్ ఇన్విస్టిగేషన్ ఫోర్స్ గుర్తించలేకపోయింది. నాలుగు సార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ బహిరంగ విన్నపాలు చేశారు.



## ఎన్నికల కౌటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

లెకింపు ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ కుమార్ వ్యాస్ అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగా ల్, బీహార్ రాష్ట్రాల సీఈవోలు తమ రాష్ట్రా ల్లో తీసుకున్న చర్యలను వివరించారు. కౌం టింగ్‌కు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఈ వో వికాస్‌రాజ్ ఈ సందర్భంగా తెలిపారు. కౌంటింగ్ అధికారులకు మొదటి రౌండ్ శిక్షణ మంగళవారం పూర్తవుతుందని వెల్లడించారు. ఈసీఐ ద్వారా 47 మంది పరిశీలకులను రాష్ట్రానికి పంపిస్తున్నట్టు డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ వ్యాస్ తెలియజేశారు.సమావేశంలో అదనపు సీఈవో డీఎస్ లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు పాల్గొన్నారు.



## అమెరికాలో రాలిన మరో విద్యాకుసుమం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మృతురాలిని తెలంగాణకు చెందిన గుంటిపల్లి సౌమ్యగా గుర్తించారు. ఆమె స్వస్థలం యాదగిరిగుట్ట శివారులోని యాదగిరిపల్లె కాగా.. స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సౌమ్య న్యూయార్క్‌లో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా.. అతివేగంతో వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సౌమ్య చదువుతో పాటు పార్ట్ టైం జాబ్ కూడా చేస్తున్నట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదుగుతుందనుకున్న తమ బిడ్డ రోడ్డు ప్రమాదంలో దూరం కావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. యువతి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అటు, ఏపీకి చెందిన తెలుగు విద్యార్థి బెలెం అచ్యుత్ అనే యువకుడు ఇటీవల న్యూయార్క్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అచ్యుత్ నగరంలోని న్యూయార్క్ స్టేట్ యూనివర్శిటీలో విద్య అభ్యసిస్తున్నాడు. ఈ నెల 22న బుధవారం సాయంత్రం బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది. 'న్యూయార్క్ స్టేట్ వర్శిటీకి చెందిన విద్యార్థి అచ్యుత్ బైక్ ప్రమాదంలో బుధవారం మధ్యాహ్నం మృతి చెందడం విచారకరం. అతని అకాల మరణం గురించి తెలిసి చాలా బాధపడ్డాం. మృతుడి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. బాధిత కుటుంబం, స్థానిక ఏజెన్సీలతో సంప్రదింపులు జరుపుతున్నాం. మృతదేహాన్ని త్వరలో భారత్ కు పంపించేందుకు బాధిత కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం.' అని ట్వీట్ చేసింది.

కాగా, ఇటీవలే అమెరికాలోని అరిజోనాలో ఫజిల్ క్రీక్ ఫాల్స్‌లో ఇద్దరు తెలుగు విద్యార్థులు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. లక్కిరెడ్డి రాకేశ్ రెడ్డి, రోహిత్ మణికంఠ లేపాల అనే ఇద్దరు విద్యార్థులు జలపాతంలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోయారు. గమనించిన స్నేహితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వారి కోసం గాలించి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో తెలంగాణ విద్యార్థి లక్కిరెడ్డి రాకేశ్ రెడ్డి.. ఖమ్మం నగరంలోని విద్యా రంగ ప్రముఖులు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏకైక కుమారుడు. ఇతను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. ఇక మరో విద్యార్థి రోహిత్ మణికంఠ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇక, ఏప్రిల్‌లో ట్రెక్కింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడి ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందిన ఘటన స్కాట్లాండ్‌లో జరిగింది. వీరిలో ఒకరు హైదరాబాద్ విద్యార్థి కాగా.. మరో విద్యార్థి ఏపీకి చెందినవారు. యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు.. పెర్త్ ÷ర్‌లోని లిన్ ఆఫ్ తమ్మెల్‌కు వెళ్లారు. అక్కడ ట్రెక్కింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి కొట్టుకుపోయారు. సమచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చేపట్టి ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. మృతులు జితేంద్రనాథ్ (26), చాణక్య (22)గా గుర్తించారు





## తీరం దాటిన రెమాల్

మొదటిపేజీ తరువాయి..

సంభవించే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి కోల్ కతాలో విమాన సర్వీసులను నిలిపివేశారు అధికారులు. అలాగే తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలకు వచ్చే, వెళ్లే రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. సహాయక చర్యల కోసం 16 బెటాలియన్లు, విపత్తు నిర్వహణ దళాలు సిద్ధంగా ఉన్నాయి. తుపాను కారణంగా నేలకూలిన చెట్లను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే పనుల్లో విపత్తు నిర్వహణ బృందాలు నిమగ్నమయ్యాయి. తుపాను తీరం దాటి అల్పపీడనంగా బలహీన పడినా.. భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ స్పష్టం చేసింది. ప్రజలు ఇళ్లలోనే ఉండి.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల్లో రేపటి వరకూ విస్తారంగా వర్షాలు కురుస్తారని తెలిపింది. మరోవైపు పశ్చిమ గాలుల ప్రభావంతో ఏపీ, యానాంలలో ఉక్కపోత మరింత పెరుగుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. అలాగే సాధారణం కంటే 2-4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని, ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించారు. ఈ నెల చివరినాటికి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. మహానగరంలో గరిష్టంగా గంటకు 74 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచగా, నగరం యొక్క ఉత్తర శివార్లలోని డమ్ డమ్ గరిష్టంగా 91 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు వాతావరణ కార్యాలయం తెలిపింది. కోల్‌కతాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉండి, బాధిత నివాసితుల కష్టాలను మరింత పెంచాయి. దక్షిణ కోల్‌కతాలోని బల్లీగంజ్, పార్క్ సర్కస్, ధాకురియా మరియు అలీపూర్, పశ్చిమాన బెహాలా మరియు ఉత్తరాన కాలేజ్ స్ట్రీట్, థాంథానియా కాలీ బారీ, %జ=% అవెన్యూ మరియు సింథిలోని ముఖ్యమైన పాకెట్‌లలోని వీధులు నీటిలో మునిగిపోయాయి. మరోవైపు.. సదరన్ అవెన్యూ, లేక్ ప్లేస్, చెట్లా, డిఎల్ ఖాన్ రోడ్, డఫెరిన్ రోడ్, బల్లిగంజ్ రోడ్, న్యూ అలీపూర్, బెహాలా, జాదవ్‌పూర్, గోల్‌పార్క్, హాతిబాగన్, జగత్ ముఖర్జీ పార్క్, కాలేజ్ స్ట్రీట్ పక్కనే ఉన్న అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకూలినట్లు నివేదికలు సూచించాయి. కోల్‌కతాలో దాదాపు 68 చెట్లు నేలకూలాయి. సమీపంలోని సాల్ట్ లేక్, రాజర్‌హాత్ ప్రాంతాల్లో మరో 75 చెట్లు నేలకూలాయి.తుఫాను కారణంగా దిఘా, కాక్‌ద్వీప్ మరియు జయనగర్ వంటి ప్రాంతాల్లో బలమైన గాలులతో వర్షం కురిసింది. ఇది సోమవారం ఉదయం తీవ్రమైంది. దక్షిణ బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలో హల్దియా (110 మిమీ), తమ్‌లుక్ (70 మిమీ) మరియు నింపిత్ (70 మిమీ) భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తర మరియు దక్షిణ 24 పరగణాలు, పుర్బా మేదినీపూర్ జిల్లాలు విస్తృతంగా నష్టపోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కోల్‌కతా, నదియా, ముర్షిదాబాద్‌తో సహా దక్షిణాది జిల్లాల్లో మంగళవారం ఉదయం వరకు బలమైన ఉపరితల గాలులతో పాటు ఒకటి లేదా రెండు స్పెల్స్‌తో తీవ్రమైన వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు.

## ఎన్డీయే కూటమిదే గెలుపు..!

### పవన్ కళ్యాణ్ ఆశించిన ఫలితం రాబోతుంది.. మాజీ మంత్రి, జనసేన నేత కొణతాల రామకృష్ణ

విజయనగరం,మే27: విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారిని మాజీ మంత్రి, జనసేన నేత కొణతాల రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశించిన ఫలితం రాబోతుంది.. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, టీడీపీనీ కలపడంతో జనసేన సఫలీ కృతమైంది.. దానికి లోకసత్తా పార్టీ కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు.. జయ ప్రకాశ్ నారాయణకు ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తరాంధ్రకు సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయి.. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయి.. వెనుకబడిన ప్రాంతం, వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఈ ఉత్తరాంధ్ర.. ఆదాయం తక్కువుగా ఉన్న ప్రాంతం.. ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఎకరాకు నీరు రావాలంటే.. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలి అని కొణతాల రామకృష్ణ వెల్లడించారు.ఇక, గత ఐదేళ్లలో ఉత్తరాంధ్ర పూర్తిగా వెనుకబడింది అని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. వంశధార, సుజల స్రవంతి ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయి.. తండ్రి మొదలు పెట్టిన ప్రాజెక్టులైనా.. కనీసం కొడుగుకుగా కూడా పూర్తి చేయలేకపోయాడు.. ఇది చాలా దురదృష్టకరం.. పోలవరం కూడా పెండింగ్ లోనే ఉంది. ఆర్జెడీ కట్టిన కాఫర్ డాం డ్యామేజ్ అయింది.. నిర్వాసితులకు కూడా డబ్బులు చెల్లించలేదు.. ప్రాజెక్టుల విషయంలో బడ్జెట్ లో ఒక లెక్కలు.. ఖర్చుపెట్టినవి ఒక లెక్కలు అని ఆయన వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని చిన్న చూపు చూశారు.. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యధిక ప్రాధాన్యత ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇవ్వాలని కోరుతున్నాం.. ప్రజలు మంచి తీర్పు ఇవ్వబోతున్నారు.. మంచి రోజులు వస్తున్నాయని కొణతాల పేర్కొన్నారు.కాగా, మోడీ సహకారంతో మన ప్రాంతాన్ని, ఆంధ్రా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోబోతున్నామని కొణతాల రామకృష్ణ చెప్పుకొచ్చారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలనీ కోరుతున్నాం.. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది ఎజెండాలో లేకుండా పోయింది.. ప్రభుత్వ డబ్బును ఇష్టానుసారంగా ఖర్చు పెట్టారు..

రాష్ట్రం విడిపోయినప్పుడు ఎంత నష్టపోయామో.. అంతకు వంద రేట్లు ఈ ఐదేళ్లలో నష్టపోయాం.. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే అభివృద్ధి లేదు.. ఇంకా వేరే జిల్లాలో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆరోపించారు. కేప్టిల్ ఇన్వెస్ట్మెంట్ పది శాతం పైనే ఉండాలి.. కానీ ఆరు శాతం మించలేదు.. జ్యూట్ మిల్లులు సైతం కనుమరుగై పోయాయి.. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు అనేవి ప్రభుత్వ విధానాలపైన ఆధారపడి ఉంటాయి.. ఈ ప్రభుత్వంలో పదిసార్లకు పైనే విద్యుత్ చార్జీలు పెంచారు.. దీంతో అవి కూడా నష్టాల్లో ఉన్నాయి.. పాలన మొదలు పెట్టడమే విధ్వంసంతో పెట్టారని మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ఆరోపణలు చేశారు.

## యాథాతథంగా గ్రూప్ వన్ పరీక్ష..

మొదటిపేజీ తరువాయి..

డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదలైన వెంటనే లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలు వచ్చాయి. దీంతో గ్రూప్-1కి దరఖాస్తు చేసుకున్న వారిలో నిరుద్యోగులతో పాటు సర్వీసులో ఉన్న ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు.ఎన్నికల నేపథ్యంలో పరీక్షలకు సరిగా ప్రిపేర్ కాలేదని .. గ్రూప్-1 అభ్యర్థులు కనీసం రెండు నెలలపాటు ప్రిలిమినరీ పరీక్షలను వాయిదా వేసి తమకు న్యాయం చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రటరీని అభ్యర్థించారు. వివిధ విభాగాల్లో మొత్తం 536 ఖాళీల కోసం గ్రూప్ 1 స్థానాలకు రాత పరీక్షను నిర్వహిస్తోంది.. 9 జూన్ 2024న రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేంద్రాలలో పరీక్ష జరగనుంది. పరీక్ష టైం మూడు గంటలు ఉంటుంది. తమ దరఖాస్తు ఫారంను విజయవంతంగా సమర్పించిన అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కావచ్చు. అభ్యర్థులు తమ గ్రూప్ 1 హాల్ టిక్కెట్‌ను పరీక్ష తేదీకి ముందు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఈ హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసి, పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాలి, ఎందుకంటే ఇది పరీక్షకు కూర్చోవడానికి వారి అర్హతను కన్ఫాం చేస్తుంది.

## నిఫ్టీ, సెన్సెక్స్ సరికొత్త రికార్డు

మొదటిపేజీ తరువాయి..

ట్రేడింగ్ సెషన్ లో స్టాక్ మార్కెట్ సరికొత్త బెంచ్ మార్క్ ను అందుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డుల్ని నమోదు చేశాయి. %బాఢూ దీూజు% సెన్సెక్స్ మొదటిసారిగా 76000 మార్క్ ను దాటింది. నిఫ్టీ 50 కూడా 500 పాయింట్లకు పైగా పెరిగి.. గరిష్ట స్థాయి 23,110.80కి చేరింది. మధ్యాహ్నం 1.26 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 495.85 పాయింట్లు పెరిగి 75,906.24 వద్ద, నిఫ్టీ 126.45 పాయింట్లు పెరిగి 23,083.55 వద్ద ఉన్నాయి. ముంబై దలాల్ స్ట్రీట్ లోనూ మార్కెట్ సూచీలు లాభాలను చూశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ స్టాక్ లు భారీ లాభాలను అందించాయి. నిఫ్టీ 50లో దివీస్ లాబొరేటరీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్ లు లాభాలు పొందిన వాటిలో టాప్ 5లో ఉన్నాయి. అలాగే విప్రో, గ్రాసిమ్, ఓఎన్ జీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్ టాప్ లూజర్ల జాబితాలో ఉన్నాయి. ఒక్కసారిగా కొత్తరికార్డులతో మదుపరులకు లాభాలతో ఆశలు చూపించిన స్టాక్ మార్కెట్లు చివరికి ఫ్లాట్ గా ముగిశాయి. 600 మేర లాభపడిన సెన్సెక్స్.. అమ్మకాల ఒత్తిడి పెరగడంతో.. వచ్చిన లాభాలన్నింటినీ కోల్పోయింది. దీంతో సెన్సెక్స్ ఫ్లాట్ గా ముగిసింది. నిఫ్టీ మాత్రం 22,900కి పైనే ముగిసింది. కేంద్రంలో బీజేపీనే మళ్లీ అధికారంలోకి వస్తుందన్న వార్తలు స్టాక్ మార్కెట్లను లాభాల బాటపట్టించాయి. జూన్ 4 ఫలితాల తర్వాత బీజేపీ దేశంలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించనుందంటూ యూబీఎస్ అంచనా వేసింది. ఒకవేళ బీజేపీ 250 కంటే తక్కువ సీట్లు సాధిస్తే.. ఇన్వెస్టర్లు 10-20 శాతం నష్టపోయే అవకాశాలున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

## అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

నన్ను దేవుడే పంపించాడంటూ ఇటీవల మోడీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. జూన్ 4 తర్వాత అవినీతి గురించి ఈడీ మోడీని అడిగితే, నాకేమీ తెలియదు.. నన్ను పంపింది దేవుడే అని చెబుతారా అని ప్రశ్నించారు. దేశంలోని యువతకు ఉపాధి కల్పించడంలో మోడీ విఫలమయ్యారని ఆరోపించారు. మోడీ జీ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం మానేయండి.. దేశాన్ని విభజించడానికి ప్రయత్నించవద్దని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని యువతకు ఎంత ఉపాధి కల్పించారో, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముందుగా బీహార్ యువతకు చెప్పాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2 కోట్ల ఉద్యోగాల గురించి మాట్లాడిన మీరు ఒక్క యువకుడికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. మరోవైపు.. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో ప్రతి



నెలా రూ.8,500 జమ చేస్తామని, మహిళలకు ఆర్థిక సాయం అందించడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితిలో మార్పులు వస్తాయని రాహుల్ గాంధీ తెలిపారు. మరోవైపు.. ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కూడా బీజేపీపై విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులెవరూ మోడీ ప్రసంగాన్ని వినడానికి ఇష్టపడేంతగా ప్రధాని భాష స్థాయి పడిపోయిందని అన్నారు. కాగా.. ప్రస్తుతం దేశంలోని నేతలంతా చివరి దశ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. పాట్నాలోని పాలిగంజ్‌లో భారత కూటమి బహిరంగ సభ జరిగింది. రాహుల్ గాంధీ, తేజస్వి, ఇతర నేతలు కూడా ఈ సమావేశానికి చేరుకున్నారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్, ఇతర భారత కూటమి నాయకులు వేదికపైకి చేరుకున్నారు. వేదిక అకస్మాత్తుగా విరిగిపోయింది. అయితే.. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. స్టేజ్ కూలిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వేదిక కూలే సమయంలో మిసా భారతి రాహుల్‌గాంధీ చేయి పట్టుకుని నిలబడ్డారు. కొంత సమయం తర్వాత భద్రతా సిబ్బంది రాహుల్ వద్దకు చేరుకోగా.. తాను క్షేమంగా ఉన్నానని చెప్పడం వీడియోలో కనిపించింది. మరికొందరు నేతలు వేదికపై తేజస్వి యాదవ్ ను పట్టుకున్నారు. అంతకుముందు పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నలు సంధించారు. కాగా.. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేశంలో ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ పూర్తయింది. ఆరో దశ ఓటింగ్ మే 25న ముగిసింది. ఏడో, చివరి దశ లోక్‌సభ పోలింగ్ జూన్ 1న ఉంది. ఈ దశలో 57 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఏడు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ లో కూడా ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

రామకృష్ణాపూర్,మే27, (ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే ఫోర్ గడ్డ నందు గుజ్జ సుధాకర్ మధునక్క దంపతులు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. గుజ్జ సుధాకర్ టైలరింగ్ పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు.అతనికి పక్షవాతం వచ్చి కదలలేని పరిస్థితిలో ఉన్నాడు. వారిది నిరుపేద కుటుంబం.వారి ఆర్థిక పరిస్థితి బాగోలేక



వైద్యం చేపించుకోవడానికి డబ్బులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం కుల బాంధవులు వారికి తోచినంత సహాయంగా 28వేల626 రూపాయల ఆర్థిక సహాయాన్ని సుధాకర్ భార్యకు సోమవారం అందించారు.వారి కుటుంబ సభ్యులు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.అనంతరం జనరల్ సెక్రెటరీ ఆడేపు తిరుపతి, అధ్యక్షులు ఆడేపు కృష్ణకుమార్ లు మాట్లాడుతూ కుల బాంధవుడు సుధాకర్ పరిస్థితిని చూసి చలించి పోయామని, కుల బాంధవులలో ఎవరైనా తీవ్ర అనారోగ్యంతో ఉన్నట్టు సమాచారం తెలిపితే వారికి కూడా సహాయం చేస్తామని తెలిపారు.గుజ్జ సుధాకర్ చికిత్స కోసం ఇంకాఎవరైన దాతలు ఉంటే ముందుకు వచ్చి స్పందించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య, అక్కపల్లి సమ్మయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యులు బోద్దున మల్లేష్, ఆడెపు లచ్చన్న, ఇప్పకాయల లింగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ కుమార్, జాయింట్ సెక్రెటరీ వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

మందమర్రి , మే 27(ప్రజాజ్యోతి) : మందమర్రి మండలం శంకరపల్లి, చిర్రకుంటగ్రామపంచాయతీల పరిధిలోని రైతులకు విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల



వ్యవసాయ అధికారి రాజేశం అవగాహన కల్పించారు. లూజుగా ఉన్న విత్తన సంచులను కొనుగోలు చేయరాదని, అధీకృత లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ వద్ద నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదు పొంది ఆ రసీదు %ం% విత్తన సంచులను పంట కోత పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, శంకరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్,కారొబార్ హర్ష, రైతులు వొద్నాల కొమురయ్య, రాంచందర్, రాజయ్య, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై ఆత్మహత్య

మందమర్రి , మే 27(ప్రజాజ్యోతి) : మందమర్రి 3వ జోన్ కు చెందిన మేకల రవి (47) అనే వ్యక్తి తాగుడుకు బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు



ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కూలి పని చేసుకునే రవి మద్యానికి బానిస అయ్యాడు. తాగడానికి డబ్బులు ఇవ్వాలంటూ తరచూ భార్యని వేధిస్తుండేవాడు. ఆదివారం రాత్రి కూడా మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని భార్యతో గొడవకు దిగాడు. ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతన్ని ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో రవి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఏపిపి పనుల పర్యవేక్షణ

నేరడిగొండ మే 27 (ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను సోమవారం మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్, ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్, బంధం రేగడి ఎంపీపీ ఎస్, పాఠశాలల పనుల పర్యవేక్షణను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారని అమ్మ ఆదర్శ పనులను చేపట్టుతున్న మహిళా సంఘాల సభ్యులు పేర్కొన్నారు, అనంతరం పనులలో వేగం పెంచాలని పాఠశాలల పునః ప్రారంభ సమయానికల్లా పూర్తి కావాలని సూచించారు,ఆయన వెంట ఏ ఈ సంజయ్, డబ్ల్యూ ఐ డి సి, ఈ ఈ, నర్సయ్య,ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యవేక్షించారాని పేర్కొన్నారు.



## వ్యవసాయ అధికారుల నిర్ల క్ష్యం వల్లే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాలు

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) అదికారుల నిర్లక్ష్యం, అసమ ర్థత వల్లే వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తూ రైతుల ను దోచు కుంటు న్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నా రు. సోమవారం ఎమ్మార్పీఎస్ కార్యాలయం ఇచ్చోడలో ఆయ న మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫెర్టిలైజర్స్ షా పులలో, విత్తన దుకాణాలకు, ఎలాంటి లైసెన్స్ లేకుండా కనీస అనుభవం లేకుండా అధికారు లు పలు దుకాణాలకు అక్రమం గా అనుమతులు ఇస్తూ దుకా ణ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్లో యదే చ్ఛగా అమ్ముతున్నారు అని పే ర్కొన్నారు.ఈ వ్యవహారం అం తా జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. రైతుల సంక్షేమం కో సం పాటు పడుతున్నామని గొ ప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభు త్వం నకిలీ పత్తి విత్తనాలను అరికట్టెందుకు రైతులకు జవా బు చెప్పాల్సిన బాధ్యత ఉంద ని గుర్తు చేషారు. ఇటీవల దొరి కిన నకిలీ పత్తి విత్తనాలు అ మ్ముతున్న సామ అశోక్ రెడ్డి, రాజేందర్ లపై పీడీయాక్టు కే సు నమోదు చేసి కఠిన చర్య లు తీసుకోవాలనీ కోరుతూ ఇకనుండి రైతులు నకిలీ విత్త నాలు అమ్ముతున్న వారిపై తిరుగుబాటు చేయాలని పిలు పిలుపిచ్చారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రతిరోజు దీనిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కలె క్టరు కార్యాలయం లో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి ఈ ఘ టనలను పునరావృతంగా ప్రతి ష్టమైన చర్యలు చేపట్టాలని ఎ మ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతులతో




ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభా ష్ మాదిగ, మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాం త్, మాదిగ టౌన్ అధ్యక్షులు దు బాక చందు మాదిగ రాజేశ్వర్ రాజశేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

## ఓట్లు లెక్కింపు సిబ్బంది ర్యాం డ మైజేషన్ ప్రక్రియ పూర్తి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) ఈటిపిబిఎస్, ఈవిఎం, కౌంటిం గ్ సిబ్బంది ర్యాండ మైజేషన్




ప్రక్రియను పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి రాజర్షి షా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్/రిటర్నింగ్ అధికారి రాజర్షి షా తన ఛాంబర్ లో ఈవిఎం, ఈటిపిబిఎస్ కౌంటిం గ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం కౌంటింగ్ సిబ్బంది మొత్తం 108 మంది, కౌంటింగ్ సూపర్ వైసర్ 36, కౌంటింగ్ అసిస్టెంట్స్ 36, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ 36, అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బంది మొత్తం 68, సూపర్ వైసర్స్ 17, కౌంటింగ్ అసిస్టెంట్స్ 34, మైక్రో అబ్జర్వర్స్ 17, మంది నియమించారు. అదిలాబాద్ , బోథ్ అసెంబ్లీ పరిధిలో ఈవిఎం కౌంటింగ్ కొరకు 14 టేబుల్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క టేబుల్ కు (నలుగు రు) సూపర్వైజర్, ఇద్దరు కౌం టింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లు ఉంటారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కొర కు 7 సెగ్మెంట్స్ లకు సంబంధించి 14 టేబుల్స్ ఉంటాయని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్న 2219 య్యొక్క ఆన్ లైన్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ ద్వారా వారి యొక్క 13ఎ, 13 బి కవర్లను పరిశీ లించడం జరుగుతుందని ఆ యన అన్నారు. ఇందులో కలె క్టరేట్ ఏఓ అరవింద్, టెక్ని కల్ మేనేజర్ విలాస్, తదితరు లు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) మన సంస్కృతి సంప్రదాయా లు, ఆచార వ్యవహారాలను రాబోవు



తరాలకు అందించా ల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీ బిడ్డపై ఉందని ఖానాపూర్ ని యోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్ అన్నారు. తీర్యాణి మండలంలోని పంగిడి-మాదొర గ్రామంలో 'భావె మహినా' సంద ర్భంగా వెడ్మ పరివార్ వారి ఆ ధ్వర్యంలో నిర్వహించిన పెర్స పెన్ పూజలలో ఎమ్మెల్యే పాల్గొ ని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆది వాసీలు ప్రకృతిని దైవంగా భా వించి ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి తమ సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్య వహారాలను యావత్ ప్రపం చానికి చాటి



చెప్పడం జరుగు తుందని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మరువ వద్దన్నారు. తరతరాలుగా ఆచరిస్తూ వస్తు న్న సంస్కృతి సంప్రదాయాల ను కాపాడాల్సిన బాధ్యత మ నందరిపై ఎంతైన ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో వెడ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న పోలీసులు కేసు నమోదు

కొడంగల్ మే 27 ప్రజా జ్యోతి న్యూస్ కోడంగల్ మండలం హస్నాబాద్ గ్రామంలో 9.72 క్వింటాళ్ల



నకిలీ పత్తి విత్తనాలు వ్యవసాయ శాఖ. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై భరత్ రెడ్డి తెలిపారు. ఇడుపులపాడు గ్రామం ప్రకాశం జిల్లాకు చెందిన వేణుబాబు గత 20 సంవత్సరాలుగా సర్జఖాన్ పేటలో నివాసం ఉంటున్నాడు. కోస్గి మండలం సర్జాఖాన్ పేట్ గ్రామానికి చెందిన హనుమయ్య లు ఇద్దరు కలిసి నకిలీ పత్తి విత్తనాలను హస్నాబాద్ పరిసర ప్రాంతాలలో రైతులకు ఎక్కువ ధరకు విక్రయించాలని హనుమయ్య మామ అయిన హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిని ఆశప్ప ఇంట్లో రూము అద్దెకు తీసుకొని నకిలీ పత్తి విత్తనాలను ఉంచారు. నమ్మదగిన సమాచారం మేరకు ఏవో లావణ్య. ఎస్సై భరత్ రెడ్డి లు తమ సిబ్బందితో కలిసి హనుమయ్య. వేణుబాబులను విచారించగా హస్నాబాద్ పరిసర ప్రాంతాలలోని రైతులకు ఎక్కువ ధరకు నకిలీ పత్తి విత్తనాలు అమ్మాలనే ఉద్దేశంతో హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిని ఆశప్ప ఇంట్లో అద్దె రూము తీసుకుని నిలువ ఉంచినట్టు తెలిపారు. గతంలో వేణుబాబు నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేసినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య పంచనామ నిర్వహించి ఎస్సై భరత్ రెడ్డి కి ఫిర్యాదు చేయగా నకిలీ పత్తి విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకొని హనుమయ్య. వేణుబాబు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భరత్ రెడ్డి తెలిపారు.

## వందకి పైగా నగరాల్లో యుపిఎస్సి అభ్యాస్ ప్రిలిమ్స్‌ను నిర్వహిస్తున్న విజన్ ఐఏఎస్

శేరిలింగంపల్లి,మే27(ప్రజాజ్యోతి): ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ టీచింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన విజన్ ఐఏఎస్,భారతదేశంలోని 100కి పైగా నగరాల్లో యుపిఎస్సి అభ్యాస్ ప్రిలిమ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. యూపీఎస్ సి అభ్యాస్ ప్రిలిమ్స్ ఏ వి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ %ం% కామర్స్ (హైదరాబాద్‌లోని ఆఫ్‌లైన్ సెంటర్) లో జరిగింది.హైదరాబాద్‌లో 1,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 28,000 మందికి పైగా దీనిలో పాల్గొననున్నారు.మే 26, 2024న దీనిని నిర్వహించటానికి షెడ్యూల్ చేయబడింది. హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, భోపాల్, చండీగఢ్, ఢిల్లీ,గౌహతి,జైపూర్, జోధ్‌పూర్, లక్నో, ప్రయాగ్‌రాజ్, పూణే,రాంచీ సహా పలు నగరాల్లోని వివిధ కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది. యుపిఎస్సి ప్రిలిమ్స్ పరీక్ష యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష ప్రయాణానికి నాంది పలికుతుంది. దీని ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఆబ్జెక్టివ్ థింకింగ్ మరియు రీజనింగ్ స్కిల్స్‌ను విశ్లేషించడంలో, పెంపొందించడంలో ఔత్సాహికులకు సహాయపడేందుకు విజన్ ఐఏఎస్ అభ్యాస్ ప్రిలిమ్స్‌ను నిర్వహిస్తోంది.విజన్ఐఎఎస్, హైదరాబాద్, బ్రాంచ్ హెడ్,హరేకృష్ణ సింగ్ మాట్లాడుతూ..యుపిఎస్సి అభ్యర్థులకు ఇది సంతోషకరమైన రోజు! దేశవ్యాప్తంగా 100కి పైగా పరీక్షా కేంద్రాలలో అభ్యాస్ ప్రిలిమ్స్ మాక్ టెస్ట్ 3లో హాజరయ్యే అభ్యర్థులకు విజన్ఐఎఎస్ తన తలుపులు తెరుస్తోంది.వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు నిజమైన యుపిఎస్సి ప్రిలిమ్స్ అనుభవాన్ని పొందేలా రూపొందించబడిన వాతావరణంలో తమకు కేటాయించిన కేంద్రాలలో పరీక్ష రాస్తున్నారు.ఇది వారి





పరీక్ష సంసిద్ధత ను పరీక్షించటం తో పాటుగా జాతీయ స్థాయిలో తులనాత్మక విశ్లేషణను అందిస్తుంది.

## విలీనం కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ మున్సిపల్ పరిధి లో వీలీనమైన కాలనీల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తా నని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.సోమవారం పట్ట ణంలోని కే.ఆర్.కే కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో విస్తృ తంగా తిరుగుతూ ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకున్నా రు. నీటి సమస్యతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని కా ల నీవాసులు ఎమ్మెల్యేకు తెలు పగా వెంటనే





స్పందిస్తూ మున్సి పల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి నీటి సమస్యను పరి ష్కరించాలని ఆదేశించారు. అ నంతరం కాలనీలో మరమ్మత్తు లు చేపడుతున్న నీటి పైప్ లైన్ పనులను పరిశీలించారు. అం తకుముందు బస్తీ దవఖానను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా దవఖానలో రిజిష్ట ర్ లను పరిశీలించారు. రోగుల తో మాట్లాడి వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఆ స్పత్రికి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని సూచిం చారు. బిజెపి నాయకులు చి క్కాల దత్తు, సాయి, రాము, రే ఖ, ముకుంద్, గంగు బాయి, అ నిల్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 31 వరకె జొన్నలు కొనుగోలు

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక స హకార సంఘాల ద్వారా 9 కొ నుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామాల వారిగా షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ కనీసపు మద్ద తు ధరతో ఇప్పటివరకు 30 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను 1401 0 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. ఈ కొనుగో లు గ్రామాల వారి షెడ్యూల్ ప్రకారం దాదాపు అన్ని గ్రామా లు పూర్తికావడం జరిగింది. ఈ విషయంలో మార్క్ఫెడ్ ప్రధాన కార్యాలయం నుంచి అందిన ఆదేశానుసారం జొన్నల కొను గోలు ఈనెల 31 వరకు జిల్లా మొత్తంలో అన్ని జొన్నలు కొను గోలు కేంద్రాలను మూసి వేయ దం జరుగుతుందని అదికార వర్గాలు వెల్లడించాయి. ఈ వి షయాన్ని జిల్లాలోని జొన్నలు అమ్మని మిగిలిన రైతులు తమ కు సంబంధించిన మార్కెట్ యార్డులో తమ జొన్న పంట తే మ 14 శాతం ఉండే విధంగా ఆరబెట్టి చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచి జొన్న కొనుగోలు చి వరి తేదీ ఈ నెల 31 లోపల అ మ్మి మద్దతు ధర 3180 క్విం టాలుకు పొందాలని సూచిం చారు. చివరి తేదీ 31 తర్వాత జొన్నల కొనుగోలు మార్క్ ఫెడ్ ద్వారా నిలిపివేయడం జరుగు తుందని తెలిపారు.

## పిల్లల సందడి వేషవి శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) భారత్ దేకో స్వచ్ఛంద సంస్థ వా రి సౌజన్యంతో సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న పిల్లల సందడి వేసవి శిబిరాన్ని సద్వి నియోగం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త అన్నారు. సోమవారం ఉట్నూర్ లో ని స్థానిక వికాసం ప్రత్యేక పాఠశాలలో ఏర్పాటు చేసిన వే సవి శిబిరాన్ని సందర్శించి వి ద్యార్థుల కు





ఆటపాటలతో కృ త్యాధార బోధన చేయాలని, డ్రా యింగ్, పెయింటింగ్ నేర్పించా లని వాలంటీర్లకు సూచించారు. నాణ్యమైన భోజనం తోపాటు ప్రతిరోజు ఉదయం పాలు, బి స్కెట్లు, విరామ సమయంలో పండ్లు అందించాలని నిర్వాహ కులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఉట్నూర్ ఏ టి డి ఓ కే క్రాంతి కుమార్, నీతి అయోగ్ సి పి ఓ ఆర్. రాహుల్, పిఎంఆర్సి, ఆర్పిఎం గోవింద రావు, వికాసం పాఠశాల ప్రిన్సిపాల్ వికాస్, భారత్ దేకో స్వ చ్ఛంద సంస్థ ప్రతినిధులు వా లంటీర్లు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### -వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్

తాండూర్ మే 27 ప్రజా జ్యోతి:- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గల విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఒక వ్యక్తి అనుమానస్పంద స్థితిలో మృతి చెంది పడి ఉనట్లు గుర్తించామని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు.



మృతుడు వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెంగోముల్ కు చెందిన భీమ్మమ్మోళ్ళ నర్సింలు తండ్రి అనంతయ్య, వయసు( 51) సంవత్సరం, వృత్తి కూలీ పని చేసేవాడని చెప్పారు.

నెల 24న బయటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని చెప్పారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు పట్టిన సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు.

## ప్రమాదవశాత్తు చనిపోయిన హామాలి కురుమయ్య

"మానవతా దృక్పథంతో ఒక లక్షల చెక్కును అందజేత

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి): పెబ్బేరు మండలం తాటిపాముల గ్రామానికి చెందిన అంకె కురుమయ్య దాన్యం కొనుగోలు కేంద్రంలో



ప్రమాదవశాత్తు మరణించారు. అంకె కురుమయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబం పేదరికంలో ఉన్న సంగతి తెలుసుకొని పెబ్బేరు సింగిల్ విండో పాలకవర్గం చైర్మన్ గౌని కోదండరాం రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్స్ ఎద్దుల విజయవర్దన్ రెడ్డి,వాసుదేవా రెడ్డిలు మానవత దృక్పథంతో వారి కుటుంబానికి రూ.లక్షల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే సీజన్ లో మరొ రూ.లక్ష అంకె కురుమయ్య కూతుర్లపై లపై ఫిక్స్ డిపార్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాటిపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమయ్య, ఎస్సీ సెల్ నాయకులు రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి పై యువత ముందుచూపుతో నడవాలి

**పెబ్బేర్ లో హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే27(ప్రజా జ్యోతి): యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని



భవిష్యత్తులో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావార్చి హెూటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగ లను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్,గుమ్మడం వెంకట్రాంరెడ్డి, శ్రీరంగాపురం మండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో హెడ్‌కానిస్టేబుల్ మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణం మూడో వార్డుకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ సాగర్ ఆకస్మికంగా గుండె నొప్పితో మృతి



చెందారు. పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహనా

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):
యువత మాదక ద్రవ్యాల వినియోగం, చెడు అలవాట్లు నుండి దూరం ఉండే విధంగా కళాశాలలు ప్రారంభం అయ్యే నాటి నుండి అవగాహన కల్పించాలని



జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ సి కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ మీటింగ్ ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని, అడ్మిషన్లు పూర్తి అయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు ఒక ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తగు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగు అయ్యే ప్రమాదం ఉందని,దీనిని అరికట్టేందుకు వ్యవసాయ, అటవీ శాఖ, పోలీస్ శాఖ ద్వారా సమిష్టి గా నిఘా ఉంచాలని ఆదేశించారు. సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబందు రద్దు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ ఆర్డీఓ పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ తసీతారులు పాల్గొన్నారు.

## వనపర్తి నేల మరిచిపోలేని వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ

– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, మే 27(ప్రజా జ్యోతి):
భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నీ వనపర్తి నేల ఎల్లప్పటికి గుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా ప్రధానమంత్రిగా కొనసాగిన జవహర్లాల్ నెహ్రూ చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఛీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు చీర్ల సత్యం, జంపన్న, కృష్ణ బాబు, యాదగిరి, మధు గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, పట్టణ డా పగిడాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, చుక్కరాజు బొంబాయి మన్నెంకొండ నందిమల్ల చంద్రమౌళి, లతీఫ్, కో ఆప్షన్ నెంబర్ కైరున్ షఫీ, ఎంపీటీసీ నాగరాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలుగా కృషి చేసిన జవహర్ లాల్ నెహ్రూ

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి): దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలుగా కృషి చేసిన మహెూన్నత వ్యక్తి జవహర్



లాల్ నెహ్రూ అని రాష్ట్ర ప్రణాళిక సంఘ%శీ% ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు.
సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలుగా కృషి చేశారని, అప్పట్లో పేదరికం,నిరక్షరాస్యత, సామాజిక సమానతలు తొలగించడానికి అనేక వ్యవస్థలను సమన్వయం చేశారని అన్నారు. నెహ్రుకు వనపర్తి జిల్లాకు మంచి స్వస్థ సంబంధాలు ఉన్నాయని,అప్పట్లో వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న పాలిటెక్నికల్ కళాశాలను,భూదాన ఉద్యమం జరుగుతున్న సమయంలో పానగల్ మండలం మాధవ్ రావు పల్లి గ్రామాన్ని సందర్శించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, అడ్వకేట్ కిరణ్ కుమార్, వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ,పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, రాగి వేణు,బాబా, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాముడు, చెన్న రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, రిటైర్మెంట్ సెల్ అధ్యక్షులు వేణచారి, రాగి అక్షయ్ కుమార్, అబ్దుల్లా,నాగరాజు, నరసింహ, వెంకటేష్,సురేష్ గౌడ్,రవీందర్ రెడ్డి, నవీన్ కుమార్, మాజీ ఎంపీటిసి సభ్యులు మన్యం, మెంటపల్లి రాములు,వెంకటేశ్వర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహిత్యానికి సురవరం చేసిన కృషి చిరస్మరణీయం

సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):
తెలంగాణ సాహిత్యానికి సురవరం చేసిన కృషి చిరస్మరణీయమని



సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు.పలుస శంకర్ గౌడ్ అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకొని సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ కవులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని గుర్తు చేశారు. ప్రతాపరెడ్డి రచించిన గోల్కొండ కవుల సంచిక,ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హైందవ ధర్మ వీరులు,హిందువుల పండుగలు మున్నగు గ్రంథాలు ఆయన ప్రతిభకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఆయన సంపాదకత్వం వహించిన గోల్కొండ కవుల సంచిక తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని వివరించారు. తెలుగు సాహిత్యానికి తమవంతు సేవలందిస్తున్న కవులు కందూరు నారాయణరెడ్డి,జనజ్వాల, సందాపురం బిచ్చయ్య,వీరాచారి,నాగేంద్ర గౌడ్,మాందాపురం సుజాతమ్మ లను నిర్వాహకులు శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో బైరోజు చంద్ర శేఖర్,సత్తార్,హెడ్ మాస్టర్స్ సూర చంద్ర శేఖర్,మద్దిలేటి,రాములు యాదవ్,డా.బి.శ్యాం సుందర్,డా.నరేశ్ కుమార్ , బొజ్జీ బాబు,బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 27:
ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా క్రమశిక్షణతో మెలుగుతూ సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటున్న శిష్యులను అభినందించారు. .



అంటూ నాగర్ కర్నూల్ జడ్పీ హైస్కూల్. 1989-90 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 110 మందిఒకే వేదికపైకి చేరుకుని దాదాపు 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆదివారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అప్పటి ప్రధానోపాధ్యాయులు భగవంతు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భగవంతు రెడ్డి మాట్లాడుతూ అనంతరం పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 34 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులు సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం నుంచి రాత్రి వరకూ ఉత్సాహంగా, ఉల్లాసంగా సందడిగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు నిరంజన్ సార్, సుదర్శన్ గౌడ్ సార్, విష్ణుమూర్తి సార్, పిచ్చయ్య సార్లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసి విజయవంతంగా నిర్వహించిన సురేష్, సలీం, జెమిని సురేష్, రాంప్రసాద్, వినోద్, వెంకటేశ్వరరావు, కిషన్ రావు బిలకంటి మధు పూర్వ విద్యార్థులకు తోటి స్నేహితులు అభినందించారు.

## మిషన్ భగీరథ త్రాగు నీటిలో పక్షుల అవయవాలు

-ఈ పరిస్థితి ఇదొక్కటే చోటనా లేక ఇంకెక్కడైనా ఉందా ప్రశ్నిస్తున్న గ్రామస్తులు....?

నవాబుపేట్ మే 27 (ప్రజా జ్యోతి)
త్రాగునీటి కోసం గతంలో బావుల దగ్గర చేతిపంపుల దగ్గర నుండి త్రాగునీటిని తీసుకువచ్చే సందర్భాలు ఉన్నాయి. అంతేకాకుండా త్రాగునీరు కరువు ఉన్నప్పుడు దూర ప్రాంతాల నుంచి కూడా కుటుంబానికి త్రాగునీరు తీసుకువచ్చిన దాఖలాలు లేకపోలేదు. ఇటువంటి సందర్భంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని ప్రస్తుతం అందించడం జరుగుతుంది. ఈ సమయంలో ఒక్కసారిగా పక్షుల యొక్క అవయవాలు బయటపడడంతో గ్రామస్తులు ఉలికి పడటం జరిగింది..... స్థానిక గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నవబుపెట్ మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామంలో సోమవారం రోజున మంచినీటిలో పురుగులు వస్తున్నాయని నీరు లీకేజ్ అయిందేమో అని ఒకచోట



మిషన్ భగీరథ పైపును త్రవ్వి ఆ పైపును ఉన్న నీటిని పరిశీలించినప్పుడు ఆకస్మాత్తుగా నీటిలో పక్షుల యొక్క అవయవాలు బయటపడడం జరిగింది. ఈ నీటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవలసిన బాధ్యత గ్రామాధికారి పైన అలాగే ఉన్నత స్థాయి అధికారుల పైన ఉందని గ్రామస్తులు తెలిపారు. నీరు మనిషికి అత్యంత ప్రాముఖ్యమైనది ప్రాధాన్యమైంది. నీటి ద్వారానే సకల జీవరాసులు మనిషి బ్రతుకుతున్నాడని తెలుసుకోవాలి. అటువంటి నీటిలో ఈ విధంగా కలుషితం ఏర్పడితే దీనికి బాధ్యులు ఎవరు...? ఈ నీటిలో పక్షుల యొక్క అవయవాలు ఈ ఒక్క ఊరికేనా ఇంకా ఎన్ని ఊర్లకు ఈ విధంగా వచ్చాయని ప్రశ్నించాలరు...? ఈ మిషన్ భగీరథ నీరు ను గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అనునిత్యం పరిశీలన చేసి శుభ్రమైన నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. మిషన్ భగీరథ కు సంబంధించిన మండల అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి అందిస్తున్న ఈ నీరును ఎక్కడ కూడా లోటు పాటు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సంఘటన ద్వారా ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు కానీ మండల స్థాయి అధికారులు కానీ మిషన్ భగీరథ అధికారులు కానీ తగు చర్యలు తీసుకుని ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కలుషితమైన నీరును తాగితే మనుషులకు అనారోగ్యం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరు...? ఈ పరిస్థితుల్లో ఎప్పుడూ మనిషికి అనారోగ్యం వస్తుందో తెలియదు ఈ నీటిని పరిశీలన చేయకుంటే అలాగే ప్రతిరోజు నీటిని తాగితే లేనిపోని అనారోగ్యాలు సంభవించినప్పుడు పేదవారు బడుగు బలహీన వర్గాల వారు భరించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అన్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు ఈ సంఘటనను గుర్తుంచుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## న్యూజెర్సీలో దేవరకద్ర ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

దేవరకద్ర, మే 27 (ప్రజా జ్యోతి)
అమెరికా పర్యటనలో ఉన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి అడ్డాకుల



గ్రామానికి చెందిన డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి సోదరుడు గంగుల విజయ బాస్కర్ రెడ్డి, గంగుల గీత సోమవారము ఘనంగా స్వాగతం పలికారు. శాస్త్ర వేత్త అయిన గంగుల విజయ భాస్కర్ రెడ్డి అమెరికాలోని న్యూ జెర్సీ లో స్థిరపడ్డారు. అనంతరం గంగుల గీత, విజయభాస్కర్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు భోజనానికి ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచాలి

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి
జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):
గృహ నిర్మాణాలకు,ప్రభుత్వ పనులకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో మన



ఇసుక వాహనం పై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ సెక్రటరీ నుండి అనుమతి పొందిన గృహ నిర్మాణాలకు, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రభుత్వ నిర్మాణ పనులకు నాణ్యమైన ఇసుకను ప్రభుత్వ ధరకు సరఫరా చేసేవిధంగా తహశీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని, అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత మేరకు ఇసుక అవసరం ఉందో జిల్లా యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులను సూచించారు. అక్రమ ఇసుక తరలింపు పై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్,ఏ.డి.మైన్స్ పి. శ్రీనివాస్,తహసిల్దార్ కిషన్ నాయక్,జూమ్ యాప్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే మూడు రోజులు జైలు శిక్ష : ఎస్ఐ రమేష్ కుమార్

బషీరాబాద్ మే 27 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా మమ్మరంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను, మైనర్ డ్రైవింగ్ చేసే వాహనాలను మద్యం సేవించి నడిపే వాహనాలను సీజ్ చేశామని ఎస్సై రమేష్ కుమార్ అన్నారు, ఈ



సందర్భంలో వారు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను 26 తారీకు నాడు 8 వాహనాలను సీజ్ చేయడం జరిగింది, వీటిలో కొన్ని వాహనాలకు సోమవారం రోజు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు సంబంధింత యజమానులు సాయంతో వాహనాలకు నెంబర్ ప్లేట్ బిగించి మళ్లీ వారికి అప్పగించడం జరిగింది. నెంబర్ ప్లేట్లు లేకుండా బయటికి వాహనాలు తీసుకురాకూడదు మైనర్ ఎవరైతే ఉన్నారో వెహికల్ నడిపినచో వారిపైన బండి యజమాని పైన కేసు నమోదు చేయబడుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపితే మూడు రోజులు జైలు శిక్ష ఉంటుందని అన్నారు , తల్లిదండ్రులు గాని ఇతరులు ఎవరైనా టూ వీలర్ వెహికల్స్ మైనర్లకు ఇచ్చినచో యజమానులపై తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

## అటవీ భూమల సేద్యం సమస్యల పై ఎమ్మెల్యే ను కలిసిన చాకల్ పల్లి రైతులు

పరిగి, మే 27 : (ప్రజా జ్యోతి)పరిగి, మే 01: (ప్రజా జ్యోతి)
పరిగి నియోజకవర్గం, చౌడపూర్ మండలం ఉమ్మడి చాకల్ పల్లి గ్రామ పంచాయతీ రైతులు మాజీ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో అటవీ భూమల సేద్యంలో



ఎదురవుతున్న సమస్య పై సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి కలిశారు. ఉమ్మడి చాకలి పల్లి గ్రామ రైతులు అటవీ భూమల సేద్యం కొరకు గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు యాజమాన్య హక్కులు కల్పించిందని అన్నారు. ఇది ఇలా వుండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి మమ్మాల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వున్న క్రమంలో మా సమస్య ను పరిష్కారించి మాకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డిని కలిసి విన్నపించుకున్నారు. ఈ సమస్య పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి త్వరగా సమస్య ను పరిష్కారిస్తానని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఉపఎన్నికలో తీన్మార్ మల్లన్నదే విజయం

- భారీ సంఖ్యలో పోలింగ్ కు హాజరైన పట్టభద్రులు
- కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్



**మరిపెడ,మే27( ప్రజా జ్యోతి) :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్న తప్పక గెలుస్తారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన ఎన్నికల సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం స్కూల్ లో పట్టభద్రుల ఓటేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అండగా నిలబడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.తీన్మార్ మల్లన్న అఖండ మెజార్టీతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలవబోతున్నారని జోస్యం పలికారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, పట్టభద్రులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల అంతా దోచుకున్నారని, తీన్మార్ మల్లన్న గెలుపుతో కాంగ్రెస్ కు మరింత బలం చేకూరనుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చట్టసభల్లో తీన్మార్ మల్లన్న తోడై బీఆర్ఎస్ భరతం పడతారన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. అధిక సంఖ్యలో పోలింగ్ కు హాజరై ఓటేసిన అభ్యర్థులకు దన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, నాయకులు గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, షేక్ అఫ్జల్, అఫ్సర్, అజీజ్, గండి భద్రయ్య, సురేష్, కుడితి వెంకట్ రెడ్డి, దేవరశెట్టి లక్ష్మినారాయణ, లక్ష్మిరెడ్డి, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం మే 27 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంతల కౌశమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక

* పోలింగ్ శాతం 69.16
* జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 27:** ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణ షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రజలు జిల్లా యంత్రాగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరించారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలో 8 వేల మంది పురుషులు, 4535 మంది మహిళలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, వారిలో 27వ తేదీన జరిగిన పోలింగ్ లో 5446 మంది పురుషులు, 3223 మంది మహిళలు మొతం 8669 మంది తమ ఓటు హక్కు వినియో గించుకోగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా జరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహణలో బాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.

## మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజిని పరిశీలించిన బృందం

ఈఎన్సి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ



**భూపాలపల్లి బ్యూరో మే 27 (ప్రజా జ్యోతి)** మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ నిర్మాణం లో భాగంగా దెబ్బతిన్న మేడిగడ్డ ప్రాజెక్ట్ పునరుద్ధరణ కోసం వివిధ బృందాలుగా ఏర్పడి ప్రాజెక్ట్ నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ప్రాజెక్టు గల నష్ట నివారణ చర్యలకై ఈఎంసి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మేడిగడ్డ బ్యారేజీ లోని ఏడో బ్లాక్ లో జరుగుతున్న గేట్ల కటింగ్ షీట్ ఫైల్స్ గ్రౌటింగ్ పనులను పరిశీలించిన కమిటీ రక్షణ, పునరుద్ధరణ, పర్యవేక్షణ పనులను కమిటీ. అధ్యయనం చేస్తుంది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ లో జరిగిన ప్రాజెక్ట్ లోపాలను పూర్తిస్థాయిలో ఉన్నత అధికారులకు నివేదించడున్నారు. అనిల్ కుమార్ తో పాటు కమిటీలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిపుణులు నాగేందర్ రావు, మోహన్, రామగుండం సర్కిల్ సీఈ సుధాకర్ రెడ్డి. పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పి కిరణ్ ఖరే



**భూపాలపల్లి బ్యూరో మే 27 (ప్రజా జ్యోతి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ స్కూల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న క్రమంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అక్కడ పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న పోలిసు అధికారులకు సిబ్బందికి పలు సూచనలు సూచించారు.జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టి ష్టమైన బందో బస్త్ ఏర్పాటు చేశారు.ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 27:** సోమవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖమ్మం - నల్గొండ - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో భాగంగా జి ఎమ్ ఆర్ ఎమ్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ,బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి , వారి సతీమణి వైశాలిని మరియు భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి,గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## క్యూ లైన్‌లో నిలబడి ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం - 195లో సామాన్యురాలిగా క్యూ లైన్ లో నిలబడి ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఓటు హక్కు వినియోగించు కున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగిందని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియో గించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పో లింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ప లు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకు వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- జిల్లా వ్యాప్తంగా 74.54 శాతం పోలింగ్ నమోదు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వ్యాప్తంగా సోమవారం వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా ముగిసింది. ములుగు జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓటు వేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో మండల తహశీల్దారులు, సంబంధిత అధికారులు ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి గంట గంటకు పోలింగ్ నమోదు వివరాలను తెలుసుకొని జిల్లా కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించారు.ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ శబరీష్ పోలింగ్ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులను అప్రమత్తం చేశారు.ములుగు జిల్లా వ్యాప్తంగా 74.54 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు.మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికలు ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి.

## నెహ్రూ చిత్రపటానికి ఘన నివాళులు

**శాయంపేట మే 27 ప్రజా జ్యోతి :** భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం నెహ్రూ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన ఆనంతరం దేశాన్ని పునర్ నిర్మించడంలో నెహ్రూ కృషి మరువలేనిది అన్నారు. చాచా నెహ్రూగా పిలువబడే నెహ్రూ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ దేశ ప్రగతిలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి మల్లాజీ పోతు కృష్ణమూర్తి కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి రాజ్ కుమార్ మామిడిపల్లి సాంబయ్య భాస్కర్ సుధాకర్ రావు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




**కేసముద్రం ,మే 27 (ప్రజా జ్యోతి ):** ఉమ్మడి వరంగల్-ఖమ్మం -నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కుమారులు క్రిష్ణ భార్గవ ,క్రిష్ణ కీర్తన్, ఎన్ఎస్ యుఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు 2354 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కునువినియోగించు కోనుండగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ లోని రెండు పోలింగ్ బూత్ (176,177) లలో1726 మంది లలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో మండల తహసిల్దార్ తాళ్లూరి దామోదర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కోసం తగిన ఏర్పాట్లు చేయగా సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాబు, ఎన్నికల నిర్వహణ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

**రఘునాథపల్లి,మే 27( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలో కేంద్రంలో జెడ్ పి పి ఎస్ స్కూల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. 1821 మంది ఓటర్లకు గాను 19, 20 రెండు పోలింగ్ బూత్లలో 79.62 శాతం పోలింగ్తో పురుషులు 944, మహిళలు 506 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా 11 గంటల వరకు ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. 27ఎస్ఈజి202 రఘునాథపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

# ఎర్ర చెరువు కాలువలు కబ్జా

* రైతంగానికి పెను సవాల్
* గతంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం శూన్యం
* బెల్లంపల్లి సురేష్ మాదిగ
* ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

**భూపాలపల్లి బ్యూరో మే 27 (ప్రజా జ్యోతి) :** మహదేవపూర్ మండలంలోని ఎర్ర చెరువు నుండి మందర చెరువు వరకు పూర్వం నుండి ప్రధానమైన కాల్వలను కొందరు వారి వారి భూములను కాపాడుకోవడానికి కాల్వలను సైతం కబ్జా చేస్తున్నారు. మండలంలో ఇదివరకు ఎర్ర చెరువు కాలువలను ఉ పాధి హామీ పథకం కింద వాటిని పూడికలు తీసేవారు. కనీసం ఇప్పుడు వాటి జాడే లేకపోవడం విడ్డూరం భవిష్యత్తులో కాలు వలు కబ్జా చేస్తే వర్షాకాలం ముంపు పొంచి ఉండే అవకాశాలు లేక పోలేవని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ విమర్శించారు. ప్రభుత్వ అధికారులు వీటిపై విచారణ చేసి ఎర్ర చెరువు కాలువలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.నివారణ చర్య లు తీసుకోకుండా ఉంటే రానున్న వర్షాకాలం మండల వాసు లకు తీవ్ర నష్టం జరిగే అవకాశం చాలా ఉన్నాయనీ ఎర్ర చెరువు మత్తడి పారినప్పుడు వాటి వరద ఇటు నుండి పోవ డానికి ఆస్కారం లేకుండా కాల్వలను పూర్తిగా కబ్జా చేయడం ఏంటని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రైతాంగానికి ఈ ప్రాంత వాసులకు ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చూడాలని గతంలో కూడా అధికారుల దృష్టికి తీసుకపోగా కొందరిపై చర్యలు తీసుకున్న సమయం లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని వారిని కాపాడా రని అలాంటిది కాకుండా ఇప్పుడున్న అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**శాయంపేట మే 27 ప్రజా జ్యోతి :** అప్పుల బాధతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కట్ల కనపర్తి గ్రామానికి చెందిన పెద్దపెల్లి రవీందర్ వయసు 44 వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు, అతనికి ఒక కూతురు ఒక కుమారుడు, కుమార్తె పెళ్లి చేయగా 10 లక్షల రూపాయల అప్పు చేశాడు,అప్పు ఎలా తీర్చాలో తెలియక రోజు మద్యం తాగుతూ బాధపడుతూ ఉండేవాడు. తన భార్య అయిన శ్రీదేవి ఏదో ఒక పని చేసుకుని అప్పు తీర్చుదాం అని ధైర్యం చెప్పినా కూడా వినిపించుకోకుండా మద్యం మత్తులో ఆదివారం ఇంటి వద్ద గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి మృతి చెందాడు, మృతుడి భార్య అయిన శ్రీదేవి ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రమోద్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## విత్తనాలు కొన్న తర్వాత రసీదు తప్పనిసరి తీసుకోవాలి

ఏవో గంగాజమున



**శాయంపేట, మే 27 ప్రజా జ్యోతి:** వానాకాలం 2024 సీజన్ కు గాను విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంగా జమున ఒక ప్రకటన తెలిపారు. గ్రామాల రైతులకు అవగాహన కల్పించినట్లు, అదేవిధంగా ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. రైతులు విత్తనాలు కొనే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. పంటకాలం పూర్తయ్యే వరకు రసీదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. రసీదు పై విత్తనాల వివరాలు తప్పకుండా ఉండాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను కొనరాదని స్పష్టం చేశారు. గరిష్ట ధరకు మించి విత్తనాలను కొనరాదని సూచించారు. దుకాణ యజమానుదారులు నిబంధనలు ఉల్లంగించినచో వ్యవసాయ శాఖకు తెలియజేయాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో సూడి గేదే దుర్మరణం



**మరిపెడ,మే27(ప్రజా జ్యోతి)** విద్యుత్తుఘాతానికి గురై సూడి గేదే దుర్మరణం చెందిన సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సూడి గేద యజమాని చలమల్ల నరసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.మేతకు వెళ్లి 63కేవీ ట్రాన్స్ఫార్మర్ వ్యవసాయ భూమి ప్రక్కన తక్కువ ఎత్తులో వుండడం వలన ట్రాన్స్ఫార్మర్ తీగలు కిందకి ఉండడంతో షాక్ గురై మృతి చెందినట్లుగా యజమాని వాపోయాడు. గేదె విలువ దాదాపు 50,000 వున్నట్లు అంచానా. తనకు తగిన న్యాయం చేయాలని విద్యుత్ శాఖ వారిని రైతు కోరారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

– జితేష్ వి పాటిల్




కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 27. సంగారెడ్డిలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచిన కామారెడ్డి, ఎలారెడ్డి,జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబందించిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం నాడు పరిశిలించారు. సిసి కెమెరా నిఘాలో, మూడంచెల భద్రత మధ్య సెగ్మెంట్ వారీగా ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్ లలో సీల్ వేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఇట్టి స్ట్రాంగ్ రూంలను సీఆర్పీఎఫ్, పొలిసు సిబ్బంది 24 గంటలు పర్యవేక్షణ చేస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లోని కామారెడ్డి,యెల్లారెడ్డి,జుక్కల్, బాన్సువాడ, జహీరాబాద్,నారాయణఖేడ్, అందోల్ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి జూన్ 4 న గీతం యూనివర్సిటీ లో ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు సంసిద్ధతకు చేస్తున్న ఏర్పాట్లు, తీసుకుంటున్న ముందస్తు చర్యలపై న్యూఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ జిల్లా కలెక్టర్లు, పొలిసు కమీషనర్లు, ఎస్పీ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంగారెడ్డి నుండి ఆ జిల్లా కలెక్టర్, వల్లూరు క్రాంతి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం గీతం యూనివర్సిటీ లో కామారెడ్డి జిల్లాకు సంబందించిన అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించి విజిటింగ్ రిజిస్టర్ లో సంతకం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతరం కొనసాగుతున్న భద్రతాచర్యలను అక్కడ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం



నాగిరెడ్డిపేట్ మే 27(ప్రజా జ్యోతి) జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు లయన్స్ కంటి ఆసుపత్రి బాన్సువాడ వారి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మోతిబిందు నిర్ధారణ,కంటి పరీక్షలు వైద్య శిబిరాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఏల్లారెడ్డి ప్రభుత్వ నేత్ర వైద్య సహాయ అధికారి బి.హరికిషన్ మాట్లాడుతూ 68 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 08 మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించి వారిని ఐఓల్(ఇంట్రా అక్యులర్ లెన్స్) కంటి ఆపరేషన్ నిమిత్తం బాన్సువాడ లోని లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. 12 మందికి దృష్టి లోపాలు ఉన్నట్టు గుర్తించి మెరుగైన కంటి చూపు కోసం కంటి అద్దాలను సిపారసు చేయడం జరిగిందన్నారు. మరో ఇద్దరికీ తెల్లపువ్వు ఉన్నట్టు గుర్తించి హైదరాబాద్ లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి పంపినట్లు మరికొందరికి చిన్న చిన్న దృష్టి లోపాలు గుర్తించి మందులు ఇచ్చినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్,ఎంపీహెచ్ఈవో రామారావు,ఎంపీహెచ్ఏ మురళి కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలకు ఆడిట్ నిర్వహణ



నాగిరెడ్డిపేట్ మే 27(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాలు మరియు మండల సమాఖ్యకి సంబందించిన (2023-24 )ఆర్థిక సంవత్సరానికి గాను 32 గ్రామ సంఘాల ఆడిట్ నిర్వహించినట్లు ప్రశాంత్ అండ్ ఆడిట్ కంపెనీ ఆడిటర్ ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సంఘాల్లో జరిగిన ఆర్థిక లావాదేవీల లెక్కలు పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలను ఈనెల 31వ తేదీ లోపు ఐకేపీ కార్యాలయంలోఅందజేస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, ఏపియం జగదీష్ తో పాటు సీసీ లు శ్రీనివాస్ రెడ్డి, సాయులు, సుజాత, అకౌంటెంట్ రాజు,రవి పాల్గొన్నారు.

## స్పందించిన కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్

– గడ్డం ఇందుప్రియ



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి టౌన్ మే 27. కామారెడ్డి పట్టణంలోని సోమవారం 26వ వార్డ్ లోని వీక్లీ మార్కెట్ పోచమ్మ టెంపుల్, దగ్గర్లో ఉన్న పకృతి వనం ఎదుట కంకర కుప్పలు ఉండడంవల్ల, వెంటనే కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి. స్పందించి,అక్కడికి వెళ్లి అక్కడ మున్సిపల్ సిబ్బందితో కంకర కుప్పలను తీపించారు,

## పలు రైస్ మిల్లను
## పరిశీలించిన జిల్లా పౌరసరాపరాల అధికారి

– మల్లికార్జున్ బాబు








కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 27. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తికావచ్చిందని ఇంకా 40 కేంద్రాలలో మాత్రమే ధాన్యం మిగిలి ఉందని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. సోమవారం కామారెడ్డి లోని గురు రాఘవేంద్ర రైస్ మిల్, మాచారెడ్డి మండలంలోని భావానిపేట లో శైవి రైస్ మిల్, లక్ష్మి గణపతి ఆగ్రో రైస్ మిల్, భూలక్ష్మి రైస్ మిల్, బిక్నూర్ లోని సప్తగిరి రైస్ మిల్లులను పౌర సరఫరాల ఇంచార్జ్ జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తూ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను, రైస్ మిల్లర్లను, కేంద్రాల నిర్వాహకులకు ఎప్పటికపుడు తగు ఆదేశాలిస్తూ మానిటరింగ్ చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో లోడింగ్ తో పాటు రైస్ మిల్లులలో అన్ లోడింగ్ వేగవంతంగా జరుగుతున్నదని వారు తెలిపారు. సోమవారం 104 లారీలు సమకూర్చి 2,494 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామన్నారు. 310 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయ న్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 603 కోట్లు జమచేశామన్నారు.

## బాధితుల కుటుంబాలను
## పరామర్శించిన అదనపు కలెక్టర్ చంద్రమోహన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 27. బాన్సువాడ మండలం బోర్లం, బోర్లం క్యాంప్ లో గత రాత్రి గాలివాన బీభత్సానికి గురైన బాధితులను అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ పరామర్శించి భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం అదనపు కలెక్టర్ బోర్లం , బోర్లం క్యాంప్ లో దెబ్బతిన్న రేకుల ఇండ్లు, పెంకుటిల్లులు, కల్కి చెరువు ప్రాంతంలో నేలకొరిగిన, ధ్వంసమైన విద్యుత్ స్థంబాలు సందర్శించారు. ఈదురు గాలులకు 60 ఇండ్ల మేర నష్టం వాటిల్లగా, 15 ఇండ్ల పై కప్పు రేకులు లేచిపోయి నిరాశ్రయులై పక్క ఇండ్లలో ఆశ్రయం పొందిన బాధితులను పరామర్శించి ప్రభుత్వానికి నివేదిక అందించి అన్ని విధాలా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ లు రెండు రోజులలోగా క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేయవలసినదిగా ఆదేశించారు. తక్షణ సాయంగా బాధితులకు ఉచితంగా 10 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, మంచినూనె, కారం, చినేతపండు, ఉప్పు వంటివి అందించవలసినదిగా సూచించారు. అనంతరం బాన్సువాడ, పిట్లం, నాసురుల్లాబాద్, బిచ్కుంద మండలాలలోని పలు రైస్ మిల్లులను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి అన్ లోడింగ్ పాయింట్ లను ఎక్కువగా పెట్టుకొని త్వరగా ధాన్యం దించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ముందుగా బాన్సువాడలో ఉమా మహేశ్వర ఇండస్ట్రీస్, పిట్లం లోని వైష్ణవి ఆగ్రో ఇండస్ట్రీస్, బిలాల్ బిన్నీ రైస్ మిల్, బిచ్కుంద లోని శివ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, నాసురుల్లాబాద్ లోని పారిజాత ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించారు. జిల్లాలో ఇప్పటి వరకు 350 కొనుగోలు కేంద్రాలకు గాను 310 కేంద్రాలలో కొనుగోళ్లు పూర్తిచేశామని, మిగిలిన 40 కేంద్రాలలో ధాన్యం 2,3 రోజులల్లో సేకరించి ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఇప్పటి వరకు 52,413 మంది రైతుల నుండి 670 కోట్ల విలువల 3,03,852 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 603 కోట్లు చెల్లించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, తహసీల్ధార్ వరప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు,

## నాగిరెడ్డిపేట్ వైస్ ఎంపీపీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేను..?

– మండలంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలు

– హీటెక్కుతున్న మండల రాజకీయాలు?




నాగిరెడ్డిపేట మే 27 (ప్రజా జ్యోతి) మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఎన్నికలు మే 29 బుధవారం నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఎన్నికల అధికారి వీరస్వామి ఇటీవలే పత్రిక ప్రకటన ద్వార తెలిపిన విషయం విధితమే ఈ ప్రకటనతో ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఎన్నికకు సంబందించిన ప్రక్రియను ప్రదర్శించారు. మండలంలో రాజకీయాలు హీటెక్కయి. ఈ మండల అధ్యక్షుడు ఎన్నికలు 2019లో 10 ఎంపిటిసి స్థానాలకు 5 స్థానాలు కాంగ్రెస్,2 బిఆర్ఎస్, 3 ఇండిపెండెంట్ లు కైవసం చేసుకున్నారు. ఎంపీపీ స్థానంకు రాఘవ పల్లికి చెందిన కామునిగారి కృష్ణవేణి, పోచారం కు చెందిన వినితలు పోటీపడ్డారు. కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి,బిఆర్ఎస్ నాలుగు స్వతంత్ర అభ్యర్థి ఒకటి మద్దతుతో ఈరు పార్టీలకు సమాన స్థానాలు రావడంతో అధ్యక్షుని ఎన్నిక టాస్ పద్ధతిలో కాముని గారి క్రిష్ణవేణి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ చిహ్నంపై కృష్ణవేణి గెలుపొందడంతో పార్టీ విప్ జారీ చేసి ఆమె ఓటుకు అనర్హత వేటుపడడంతో ఎంపీపీ స్థానం రద్దయింది. మండల ఉపాధ్యక్షులుగా ఉన్న తాండూర్ ఎంపీటీసీ దివిటి రాజ్ దాస్ ఇంచార్జ్ ఎంపీపీగా ఏప్రిల్ 04 వరకు కొనసాగారు. గత కొంతకాలం క్రిందట ఇంచార్జ్ ఎంపీపీ అయినా రాజదాస్ పై మండల ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం ఏప్రిల్ 04 నెగ్గడంతో ఆ వైస్ ఎంపీపీ స్థానానికి బుధవారం ఎన్నికలు జరగనున్నాయి .10 ఎంపీటీసీ స్థానాలకు రాఘవపల్లి ఎంపీటీసీ మృతిచెందగా 09 స్థానాలలో 05 బిఆర్ఎస్ కాగా,ఇటీవలే ఇద్దరు ఎంపీటీసీలు పార్టీ మారారు ఒకరు కాంగ్రెస్, మరొకరు బీజేపీలో,ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న మెజారిటీ స్థానాలతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆశావాహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఈనెల 29న పీఠం ఎవరికి వరించునో ప్రజలు, నాయకులు వేచి చూస్తున్నారు.

## రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

– రక్తదానానికి యువత ముందుకు రావాలి

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 27. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో జానమ్మ (60) రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం కావడంతో వారికి కావలసిన రక్త నిల్వలు రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో మోతే గ్రామానికి చెందిన గడ్డం రఘువీర్ రెడ్డి సహకారంతో కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో సకాలంలో రక్తాన్ని అందిరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానానికి ముందు వచ్చిన రక్తదాత గడ్డం రఘువీర్ కు ఐ.వి.ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి తెలియజేయాలని అన్నారు.



## ఒరిజినల్ ముసుగులో నకిలీ జిల్లాలో పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు..?

– గ్రామాలకు చేరవేసిన వ్యాపారులు – చోద్యం చూస్తున్న అధికారులు

– హెచ్చరికలకే పరిమితం అయి న అధికారులు, పోలీసులు?– తీవ్రంగా నష్టపోనున్న రైతులు

– గ్రామాలే లక్ష్యంగా వ్యాపారం!



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 27. ఈసారి ఖరీఫ్ సీజన్ పనులు తొందరగానే ప్రారంభం కాను న్నాయి. అప్పుడే రైతులు విత్త నాల కోసం మార్కెట్ పరుగులు తీస్తున్నారు. మార్కెట్ లో వ్యా పారులు విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలను గ్రామీణ ప్రాం తాలకు తరలించారు. అధికారు లను తప్పుదోవ పట్టించేందుకు మార్కెట్ లో విత్తనాల కొరత సృష్టిస్తున్నారు. తమ వద్ద విత్త నాలు వివిధ కంపెనీలవి ఈ వి ధంగా ఉన్నాయి అని లెక్కలు చూపిస్తున్నారు. అవి కేవలం అధికారులను మభ్యపెట్టడానికి మాత్రమే అని గ్రహించ లేక పో తున్నారు. గ్రామీణ ప్రాంతాల లో తూతూ మంత్రంగా అధి కారులు అవగాహన సమా వేశాలు నిర్వహిస్తున్నారు. ముందుగానే వ్యాపారులు సం బందిత అధికారులతో మీలా కత్ అయ్యారు. ప్రతి సంవత్స రం మాదిరిగానే ఈసారి కూడా నకిలీ విత్తనాలను పెద్ద మొత్తం లో విక్రయించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఒరిజినల్ ముసుగులో నకిలీ విత్తనాలను అమాయక రైతులకు కట్ట బెడు తున్నారు. ఇటీవల ఆదిలాబా ద్ జిల్లా కేంద్ర సమీపంలోని మా వల పరిసర ప్రాంతంలో ఓ గి డ్డంగిలో కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలను ఒరిజినల్ కంపెనీల బ్రాండ్ ల పేరట విక్ర యించేందుకు సిద్ధం చేయగా పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బం ది దాడి చేసి పట్టుకున్నారు. ఇది కేవలం రైతులను అధికా రులను తప్పుదోవ పట్టించేం దుకు మాత్రమేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా భారీ మొత్తంలో ఒరిజినల్ ప్యాకెట్ల రూపంలో నకిలి విత్త నాలను గ్రామీణ ప్రాంతాలకు ఇదివరకే తరలించినట్లు తెలు స్తోంది. తక్కువ కాలంలో ఎక్కు వ సంపాదన లక్ష్యంగా వ్యాపా రులు అనేక ఎత్తుగడలు వేస్తు న్నారు. ప్రతి సంవత్సరం మాది రిగానే ఈ ఏడాది కూడా వ్యా పారాలు పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాలు విక్రయానికి సర్వం సి ద్ధం చేసుకున్నారు. పెద్ద ఎత్తున గోడౌన్లలో నకిలీ విత్తనాలను డంపింగ్ చేసుకున్నారు. గ్రామీ ణ ప్రాంతాలే లక్ష్యంగా ఈ వ్యా పారానికి రంగం సిద్ధం చేసు కున్నారు. ఏజెన్సీ మండలాలు గ్రామాలు లక్ష్యంగా వ్యాపారు లు వ్యాపారం కొనసాగిస్తున్నా రు. జిల్లాలో నకిలీ విత్తనాలు పెద్ద మొత్తంలో రహ స్యం గా డంపింగ్ చేసుకున్న వ్యాపారులు వాటిని అదును చూసి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. అధి కారుల నిర్లక్ష్యం,అసమర్థత వ ల్ల వ్యాపారులు విచ్చల విడిగా ప్రతీ సంవత్సరం నఖిలీవిత్త నా లు అంటగడుతూదండు కుం టున్నారు. రైతులను దగా చే స్తూ పెద్ద మొత్తంలో దోచు కుం టున్నారు. గత కొంతకాలం నుం చి జిల్లాలోని మారుమూల గ్రా మీణ ప్రాంతాలే లక్ష్యంగా నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతోంది. అనేక మంది వ్యా పా రులు గుట్టుచప్పుడు కాకుం డా పెద్ద మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ లు ఏర్పా టు చేసుకొని సీజన్ ప్రారంభం కాగానే మెల్లిమెల్లిగా వెలికి తీ స్తున్నారు. వ్యాపారులు ఒక పథకం ప్రకారం ఈ నకిలీ విత్త నాలను విక్రయిస్తున్నారు. ముం దుగానే ఈ విత్తనాలు ఎలా విక్ర యించాలో నిర్ణయించుకుని, ఒ క ప్లాన్ ప్రకారం ముందుకు పో తూ లక్షల రూపాయలు గడి స్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారం భం కాగానే వర్షాలు కురవగానే రైతులు విత్తనాలు విత్తడంలో బిజీగా ఉంటారు. అది గ్రహించి వ్యాపారులు ఇదే పనిలో పని గా రైతులకు నకిలీ విత్తనా ల ను అంట గడుతున్నారు. అవ కాశం కోసం వేచి చూసి వ్యాపా రులు వర్షాలు ప్రారంభం కాగానే నకిలీ విత్తనాలను రంగంలోకి దించుతారు. పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల వ్యాపారం జరు పుతున్నారు. లక్షలాది రూపా యల సంపాదనే లక్ష్యంగా రైతు లను నిలువునా దోచు కుంటు న్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాలు,గ్రామాల లో సేతం తదితర ఆదివాసి గిరిజ నులు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో ఈ నకిలీ విత్త నా ల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగుతోంది. ఈ నకిలీ విత్త నాలను అమాయక పేద రైతు లకు అంటగడుతున్నారు. ఉద్దే ర రూపంలో కొందరు వ్యాపారు లు ఈ నకిలీ విత్తనాలను అం టగడుతుండ గా మరికొందరు ఒరిజినల్ విత్తనాలు అంటూ, అతి తక్కువ ధరకు అంటూ, రైతులను భ కాయించి నకిలీ విత్తనాలను అంట గడుతున్నా రు. ఏజెన్సీ మండలాలలో ని అనేక మారుమూల గ్రామీణ ప్రాంతాల లో ఈ నకిలీ విత్తనా ల వ్యాపారం బహిరంగంగా జరుగుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రా రంభం కాగానే అనేకమంది రై తులు ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటూ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని వ్యాపార స్తులు నకిలీ విత్తనాలను అం టగడుతున్నారు. అతి తక్కువ ధరకు అంటూ, పంట దిగుబడి వచ్చిన తర్వాత డబ్బులు ఇ వ్వండి అంటూ, కిస్తుల రూపం లో, వాయిదా పద్ధతి లో, ఎ లాంటి వడ్డీ లేకుండా ఇవ్వాల ని అంటూ ఒప్పందం కుదుర్చు కొని ఇలా అనేక రకాలుగా రై తులను మభ్యపెట్టి నకిలీ విత్త నాలను అంటగడుతున్నారు. విచ్చలవిడిగా సాగుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారంను అధికారులు, పోలీసులు అరిక ట్టడంలో విఫలమవుతున్నారు. వారు అంత శ్రద్ధ తో పట్టించుకు న్న దాఖలాలు కనిపించడం లే దు. ఫిర్యాదులు చేస్తేనే వెళ్తామ ని అధికారులు, పోలీసులు, దా టవేస్తున్నారు. తప్ప ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ నకిలీ విత్తనాల గుట్టు రట్టు విప్పలేక పోతున్నారు. మొదట ఈ నకిలీ విత్తనాల వ్యాపారంపై అధికార యంత్రాంగం, పోలీసులు ఆర్భా టాలు చేసి చివరకు పట్టించు కోలేకపోవడం పట్ల పలు అను మానాలు వ్యక్త మవుతున్నా యి. ముందుగానే వ్యాపారస్తు లు, పోలీసులు అధికారులతో మీ లాకత్ అయ్యారనే ఆరోప ణ లు గుప్పుమంటున్నాయి. నకిలీ విత్తనాలను చాకచక్యం గా వ్యాపారస్తులు విక్రయిస్తు న్నట్లు తెలుస్తోంది. మేలు రక మైన విత్తనాల కంపెనీల ము సుగులో ఈ నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మేలు రకమైన విత్తనాల ప్యా కెట్లలో ఈ నకిలీ విత్తనాలు నిం పి రైతులకు మేలు రకం విత్త నాలంటూ అంటగడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా లో ఆదివాసి గిరిజనులు అనేక మంది షావు కారుల, విత్తన దు కాణదారులు పై ఆధారపడి పం టలను సాగుచేస్తున్నారు. దీని ని ఆసరాగా చేసుకుని అమా య క గిరిజనులకు ఈ నకిలీ విత్తనాలను అంట గడుతున్నా రు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అటవీ హక్కు పత్రాలు ఇవ్వడం వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం ఘ న నీయంగా పెరిగింది. ముఖ్యం జిల్లాలో పత్తి, సోయా, జొన్న, మొక్కజొన్న, వరి, కంది, పెసరి, మినుము, తదితర పంటల సాగు కు అధి క ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఈ సారి తొందరగా నే ప్రారంభం అవుతున్న నేప థ్యంలో రైతులు విత్తనాలు సేక రించత్తడంలో బిజీగా ఉన్నారు. రైతుల తొందర పాటు ను ఆస రాగా చేసుకుని వ్యాపారస్తులు గ్రామీణ ప్రాంతాలలో పాగా వేసి బ్రోకర్లను, ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఈ నకిలీ విత్తనాల వ్యాపారం విచ్చల విడిగా కొన సాగించేందుకు సిద్ధం చేసుకుం టున్నారు. ప్రతీ సంవత్సరం ఈ నకిలీ విత్తనాలతో వ్యాపారు లు లక్షలాది రూపాయలు వెన కేసు కుంటున్నారు. రైతులను మాత్రం నిండు గా ముంచుతు న్నారు. ఈ ఏడాది సాగు విస్తీ ర్ణం పెరగడం వల్ల వ్యాపారులు కూడా విచ్చలవిడిగా పెరిగి పో యారు. ప్రతి గ్రామంలో విత్తన వ్యాపారులు వెలిశారు. మండ ల కేంద్రాలలో అడుగడుగునా, రెట్టింపు షాపులను తెరిచి విత్త నాల వ్యాపారం సాగిస్తున్నారు. తక్కువ కాలంలో ఎక్కువ సం పాదించే లక్ష్యంతో వ్యాపారులు విచ్చలవిడిగా దండు కుంటు న్నారు. ఈ విత్తనాలు విక్రయం కేవలం ఈ రెండు మూడు నెల లు మాత్రమే సాగుతుంది. ఈ తక్కువ వ్యవధిలోనే సంవత్సర ఖర్చులు రైతుల నుంచి తీయా ల నే పట్టుదలతో నకిలీ విత్త నా లను విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందు అధికారులు, పోలీ సులు హడలెత్తిస్తారు. నకిలీ విత్తనాలు విక్రయించవద్దంటూ పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటా లు ప్రోగిస్తారు. కానీ ఖరీఫ్ సీజ న్ ప్రారంభం అయిన తరువాత వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంట గడుతున్నా పట్టించుకున్న దాఖలాలు కని పించవు. అధికారులు, పోలీసు లు పత్తా లేకుండా పోతారు. చివర ఒక్కదుకాణమును కూ డా తనిఖీ చేసిన దాఖలాలు ఉండవు. అంటే మొదట్లో హడా వుడి చేసే అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అనంతరం ఏమాత్రం పట్టించు కోక పోవ డం తో పలు అనుమానాలు వ్యక్త మవుతాయి. ఇకనై నా వి చ్చలవిడిగా సాగుతున్న ఈ న కిలీ విత్తనాల వ్యాపారం పై ప్ర త్యేక నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతు న్నారు.

## ఈ నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

* అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే27** కౌడిపల్లీ మండలంలోని కుకట్లపల్లి గ్రామం లో దాన్యం కొనుగోలు సెంటర్ ను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లో సరైన తేమ శాతం నమోదు చేయాలని ,ధాన్యం కొ లుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామని,.జిల్లాలో ధాన్యం సేకరణ ఈ నెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్ర స్వామి బండ్ల ఊరేగింపు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి).** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర బండ్ల ముందు డప్పు చప్పుల్లకు చిన్నారుల నృత్యం చూపరులకు కనువిందు చేసింది. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ ఉప్పు బస్వరాజ్ మాట్లాడుతూ మంగళవారం జరుగబోయే కుస్తీ పోటీలను విజవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భక్తులు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్**

**అల్లాదుర్గం మే 27 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని పెద్ద శంకరంపేట్. టేక్మాల్. రేగోడుతో పాటు అల్లాదుర్గం మండలాల విత్తన డీలర్ లకు నకిలీ విత్తనాలపై సోమవారం మండల పరిధిలోని ముస్లాపూర్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ లు తమ దుకాణాల ముందు ధరల పట్టిక ఉంచాలని, నకిలీ విత్తనాలు అమ్ముతే చర్యలు ఉంటాయని, ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు రైతులకు విక్రయించాలన్నారు. షాపుల్లో లైసెన్సులు కనపడే విధంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు నిలువలు రిజిస్టర్లు లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, రాంప్రసాద్, అల్లాదుర్గం వ్యవసాయ అధికారి రాజే ష్, రేగోడు వ్యవసాయ అధికారి జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్డిఓ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 27** కౌడిపల్లి మండలంలోని కుకుట్లపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డిఆర్డిఓ శ్రీనివాస్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో సరైన తేమశాతం నమోదు చేయాలని ధాన్యం కొనుగోలులో రైతులు ఆధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని ధాన్యం చివరి గింజ వరకు కొంటామని అన్నారు. అనంతరం బుజరంపేట్ పాఠశాల విద్యార్థుల కొరకు డ్రెస్సులను టైలరింగ్ చేస్తున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్ డ్రాకా సంఘాల మహిళలు ఉన్నారు.

## ట్రాక్టర్ లు స్వాధీనం

**పాపన్నపేట,మే 27(ప్రజాజ్యోతి):** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సంఘటన కుర్తివాడ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు..గ్రామ శివారు లోని మంజీరా నది నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు.సమాచారం అందుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని,ఆరు ట్రాక్టర్లను స్వాధీనపరుచుకున్నారు.కేసు నమోదు చేశారు.



## సీడ్ పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏవో స్రవంతి

* సీడ్ పరిశ్రమలపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు
* ప్రతి సీడ్ పరిశ్రమకు బోర్డులు ఏర్పాటు చేయాలి
* రికార్డు లో వివరాలు పొందుపరచని సీడ్ పరిశ్రమలపై నోటీసులు



**మనోహరాబాద్, మే 27 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కళ్ళకల్ సీట్ పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అగ్రికల్చర్ అధికారి స్రవంతి. సోమవారం పలు సీడ్ పరిశ్రమలలో విత్తనాలను పరిశీలించారు. పరిశ్రమలలో నకిలీ విత్తనాలు తయారైనట్లు ఫిర్యాదులు వస్తే సీట్ పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అగ్రికల్చర్ అధికారి స్రవంతి. మానస సీడ్ యు కీస్ లక్ష్మీ స్వరూప సీట్ పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో వివరాలు పొందుపరచని లక్ష్మీ స్వరూప పరిశ్రమకు నోటీసు జారీ చేసినట్లు అగ్రికల్చర్ అధికారి స్రవంతి తెలిపారు. యు కిస్ మానస సీట్ పరిశ్రమల్లో రికార్డులు సరిగ్గా లేవని సమయానికి రికార్డుల్లో వివరాలు పొందుపరచాలని వారిని హెచ్చరించినట్లు అగ్రికల్చర్ అధికారి స్రవంతి తెలిపారు. ఉప వ్యవసాయ అధికారి నరేందర్. విత్తనాల పరిశ్రమలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

## రైతన్నలు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి



**-మండల వ్యవసాయ అధికారి, టి.నాగేందర్ రెడ్డి**

**మర్కూక్ మే 27(ప్రజాజ్యోతి )** మర్కూక్, రైతు వేదిక లో వ్యవసాయ రంగంలో పంటల సాగు విధానంలో పంట ఉత్పత్తులను అధికంగా సాధించాలంటే శ్రేష్టమైన విత్తనాన్ని ఎంచుకోవడం చాలా కీలకంగా పరిగణించవచ్చు అని మర్కుక్, మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి గారు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోని యెడల పంటల సాగులో విత్తనం మొలకెత్తకపోవడం, ఎక్కువగా తెగుళ్ళు, చీడపీడలు ఆశించడం వల్ల పంటనష్టం జరుగుతుంది. తద్వారా రైతు సోదరులు విత్తన ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి నాణ్యత, మొలకెత్తే శక్తి కలిగిన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి. విత్తనాలను ఎంచుకొనే క్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటించి అధీకృత విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవాలి. ఇలా కొనడం ద్వారా పంటనష్టం జరిగినపుడు రైతులు వ్యవసాయ ఉన్నత అధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు.విత్తనాలు ఉన్న సంచులు సరైన సీలుతో ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలి.విత్తన సంచులపై విత్తనరకం, ల్యాబ్ నంబర్, గడువు తేది తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకొన్న తరువాత మాత్రమే కొనుగోలు చేసుకోవాలి. విత్తనాన్ని కొనుగోలు చేసిన తర్వాత అధీకృత డీలర్ నుండి బిల్లుపై (రశీదు) సంతకం తీసుకోవాలి.
హైబ్రిడ్ విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విత్తనరకం, భౌతిక స్వచ్ఛత, మొలకెత్తే స్వభావం, జన్యుపర నాణ్యతను లేబుల్ మీద ఉన్నాయో లేదో గమనించి కొనుగోలు చేయాలి పంటకు నష్టం జరిగితే రైతుకు రశీదే కీలక ఆధారం. కాబట్టి పంట కాలం పూర్తయ్యే వరకు కొనుగోలు చేసిన బిల్లును జాగ్రత్తగా భద్రపరచుకోవాలి.సీల్ తీసి ఉన్న విత్తన సంచులు, పగిలిన విత్తన ప్యాకెట్లు, మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాన్ని కొనుగోలు చేయరాదు.
విత్తనాన్ని కొనుగోలు చేసే క్రమంలో విత్తన సంచి బరువు తక్కువగా అనిపిస్తే డీలర్ ముందు తూకం వేయించి తక్కువగా ఉన్న విత్తనాన్ని డీలర్‌కు ఇచ్చి కొత్త విత్తనాన్ని తీసుకోవాలి.
విత్తన మొలకథలో, పూత థలో పంటల ఎదుగుదల సరిగా లేకపోతే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు తెలియచేసి క్షేత్రానికి తీసుకవెళ్ళి చూపించాలి. విత్తనం ఎక్కడ తయారీ అయ్యిందో ఏ కంపెనీ వారు పంపిణీ చేసారో, విత్తనం అమ్మిన దుకాణదారుడి ద్వారా తెలుసుకోవాలి.వీటిలో ఏ విధమైన సంతృప్తి సమాధానం పొందలేని యెడల వ్యవసాయ శాఖ అధికారులకు వెంటనే ఫిర్యాదు చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికార్లు రజినీకాంత్, విష్ణు వర్ధన్, భాను శ్రీ మరియు రైతులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనేటప్పుడు ఒకే రకం విత్తనంకి డిమాండ్ కల్పించవద్దు



**జగదేవపూర్(ప్రజాజ్యోతి):** మండలంలోని కొత్తపేట, ధర్మారం, తీగుల్, తిమ్మాపురం, అనంతసాగర్, అంతాయిగూడ, తీగల్ నర్సాపూర్, పలుగుగడ్డ, మాందాపూర్, దౌలాపూర్ మరియు జగదేవ్పూర్ గ్రామాలలో రైతులకు విత్తన కొనుగోలు సమయములో పాటించవలసిన జాగ్రత్తలపై సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తీగల్ మరియు అనంతసాగర్ గ్రామాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరై రైతులు విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వేసవి దుక్కి ప్రయోజనాలు, అధిక సాంద్రతలో పత్తి, పంటల భీమా మరియు ఇతర పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఒక రకానికే ఎక్కువ డిమాండ్ చేయకుండా గత సంవత్సరం తమ గ్రామంలో మంచిగా పండిన ఐదు ఆరు రకాలను ఎంపిక చేసుకోని తీసుకోవాలని ఒక రకానికి పరిమితమైతే వాతావరణం అనుకూలించకపోతే సరైన దిగుబడులు రావని కాబట్టి మూడు నాలుగు రకాలను ఎంచుకున్నట్లయితే దిగుబడి పెద్దగా తగ్గదని తెలిపారు. ఒకే రకానికి డిమాండ్ ఎక్కువ ఉన్నట్లయితే డీలర్లు బ్లాక్ చేసి ఎక్కువ ధరకు అమ్మే అవకాశం ఉందని అలాంటివి ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పంట రకంతో సంబంధం లేకుండా అధిక దిగుబడులు సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఏ ఈ ఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాల పంపిణీ

**100 మంది హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.**



**రాయపోల్ మే 27 (ప్రజా జ్యోతి):** ప్రజ్ఞాపూర్ లోని హనుమాన్ భక్త బృందానికి భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను సోమవారం నాడు పార్తివేశ్వర స్వామి దేవాలయంలో 100మంది భక్తులకు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తలంబ్రాల విశిష్టత తెలియజేసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శాశ్వతమైనది చివరికి తోడుండేది రామ నామం ఒక్కటే అన్నాడు. భగవన్నామ స్మరణ వల్లనే మనిషికి మనశాంతి కలుగుతుందన్నారు. భగవంతునికి మించిన సేవ మరొక్కటి లేదన్నాడు. ప్రతి ఒక్కరికి భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేశారు. రామకోటి సంస్థ సేవను గుర్తించి భద్రాచల దేవస్థానం ఇచ్చిన ముత్యాల తలంబ్రాలను లక్షల మంది భక్తులకు అందజేయాలన్నదే సంస్థ లక్ష్యం అన్నారు.రామకోటి రామరాజు నిర్విరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గాను హనుమాన్ భక్త బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మెతుకు నర్సింలు, నాగపురి రమేష్, కురుమ ఐలయ్య, వడ్డేపల్లి లక్ష్మన్, పుట్ట కనకయ్య, చెక్కెర రమేష్, హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## టిప్పర్ తలపై నుంచి వెళ్లడంతో వ్యక్తి మృతి



**రాయపోల్ మే 27 (ప్రజాజ్యోతి):** టిప్పర్ తల పై నుంచి వెళ్లడంతో ఒకరు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన పల్లె అరవింద్ (17) మెకానిక్ ఇతర కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని పటేల్ కుంట నుంచి వ్యవసాయ పొలాలకు జేసీబీ, టిప్పర్ల సాయంతో మట్టిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో జేసీబీ మొరాయించడంతో పనులను ఆపేశారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన జెసిబి యజమాని అంకగళ్ల నర్సింలు అరవింద్ కు ఫోన్ చేసి జెసిబి రిపేర్ చేయడానికి రప్పించాడు. అరవింద్, టిప్పర్ డ్రైవర్ అశోక్, జెసిబి యజమాని నర్సింలు ముగ్గురు కలిసి జెసిబీ రిపేరు చేశారు. రాత్రి వరకు అది పూర్తి కాకపోవడంతో రాత్రి అక్కడే ఉన్నారు. టిప్పర్ డ్రైవర్ వాహనం క్యాబిన్ లో నిద్రించాడు. అరవింద్ టిప్పర్ ముందు నేలపై పడుకున్నాడు. ఉదయం తెల్లారేసరికి ఇది గమనించని టిప్పర్ డ్రైవర్ అశోక్ నిరక్షంతో అజాగ్రత్తగా లారీని స్టార్ట్ చేసి ముందుకు తీసుకెళ్లాడు.అరవింద్ పై నుంచి టిప్పర్ వాహనం వెళ్లడంతో తల ఇతర భాగాలలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అరవింద్ ను గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందాడు. టిప్పర్ డ్రైవర్ వేముల అశోక్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల న నా కుమారుడు అరవింద్ మృతి చెందాడని మృతుడి తండ్రి అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## ప్రభుత్వం గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులోని విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలి

* ఏడిఏ పుణ్యవతి.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 27.** ప్రభుత్వం నుంచి గుర్తింపు కలిగి ఉన్న ఫర్టిలైజర్ షాపులోనే రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని ఏ డి ఏ పుణ్యవతి తెలిపారు సోమవారం సదాశివపల్లిలో ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సదస్సుకు హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి గుర్తింపు కలిగి ఉన్న ఫర్టిలైజర్ షాప్ లోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని గడువు మిగిసిన విత్తనాలను రైతులు కొనరాదని, తప్పనిసరిగా డీలర్ల వద్ద రషీద్ పొందాలని లూజు ఉన్న సంచులను తీసుకోకూడదని రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఆయా గ్రామాలలో వెంకటరావుపేట్ రాయలపూర్ బూరుగడ్డ బుజరంపేట్ మనంతాయపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం ఏఆర్ఎస్వి , అగ్రోస్ రైతు కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న జాదవ్ ఏఈఓ రాజశేఖర్ గౌడ్ దివ్యశ్రీ తదితరులు ఉన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, కొండపాక మండల ఏవో ప్రియదర్శిని అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను సోమవారం పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని షాప్ లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. డీలర్లు అమ్మిన ప్రతిదానికి రసీదులు తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. ఇక నుండి ఫర్టిలైజర్, సీడ్స్ షాపులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లకు లేబుల్ ఉందా లేదా అని చెక్ చేసుకోవాలని, లూజు విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై విజయభాస్కర్, ఆయా షాపుల డీలర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక:** కొండపాక మండలం బందారం గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భవానంద శర్మ వైదిక నిర్వహణలో బంగారం పెద్దమ్మ ఆలయంలో ఉదయం 11 గంటలకు కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగలా జరిపించారు. ఈ సందర్భంగా ముదిరాజులు పెద్దమ్మ పెద్దిరాజుల కు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం బోనాలను సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా డీజే సౌండ్ ,బాణాసంచాల మోతలు, శివసత్తుల పూనకాలతో గ్రామంలో పండగ వాతావరణం సంతరిం చుకుంది. పెద్దమ్మ పెద్దిరాల కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు నీల నర్సింలు, గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్, నీల సత్యం, నీల వెంకటేష్, అరుణాకర్, అంజయ్య, రాజయ్య, శ్రీనివాస్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గజ్వేల్ రజిత కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ర్యాగళ్ళ సుగుణ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవములు ప్రారంభం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర ఆలయ 49వ బ్రహ్మోత్సవములు మంగళవారం నుండి ప్రారంభంకానున్నాయి ఆలయంలో ఉదయం నుండే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయమారాధన, అనుజ్ఞ స్వస్తి వాచనము, వాసుదేవ పుణ్యాహవాచనం, ఋత్విక్ వరణము, మృత్సంగ్రహణం, అంకురార్పణం, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విశ్వనాథశర్మ, ఆలయ వ్యవస్థాపకులు నగేష్ విష్ణు, ఆలయ అర్చకులు, అలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## చేవెళ్ల మాజీ ఎంపీ, బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి, విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన వికారాబాద్ నాయకులకు విందు

**- వడ్ల నందు తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన విశ్వేశ్వర్ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి): చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు విశేష కృషి చేసిన వికారాబాద్ బిజెపి కుటుంబ సభ్యులకు సోమవారం విందు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.



హైదరాబాద్ లోని దాస్పాల్ హోటల్ లో లంచ్ ఏర్పాటు చేసి వారితో ముచ్చటించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు తో పాటు, సీనియర్ నాయకులు పాండు గౌడ్, కోట్ పల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్యా, శరణారెడ్డి, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, సీనియర్ నాయకులు పతంగి పాండు, శివకుమార్, క్రిష్ణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలకు సాహెబ్ నగర్ గ్రామం హయత్ నగర్ మండలం లో జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు అనంతరం ఆ



అన్నదాన కార్యక్రమం చేపట్టారు వేలాదిగా భక్తులు తరలివచ్చి అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించినారు. అనంతరం చైర్మన్ పెండ్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే ఈ కార్యక్రమం భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు అధికారులు ప్రజలు విజయవంతం చేసినందుకు గాను వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారులు మురళీకృష్ణ బొమ్మిడి జంగారెడ్డి నీళ్ల కృష్ణ గౌడ్ పరమేష్ గౌడ్ బంటు లక్ష్మి బాలాచారి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు

- ఐఎంఈఐ, సీఈఐఆర్ ల ద్వారా నమోదు, దర్యాప్తు
- క్రైమ్ సిబ్బందిని అభినందించిన ఏసీపీ కేవీపీ రాజు
- 18 స్మార్ట్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేత

ఇబ్రహీంపట్నం, మే 27 (ప్రజాజ్యోతి): పోగొట్టుకున్న దొంగిలించబడిన స్మార్ట్ ఫోన్ లను పోలీసులు రికవరీ చేసి సోమవారం బాధితులకు అందజేశారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన పోగొట్టుకున్న సెల్ ఫోన్ల బాధితులు పిఎస్ లో ఫిర్యాదు చేసారు. దీంతో పోలీసులు పోగొట్టుకున్న దొంగిలించబడిన సెల్ఫోన్ల ఐఎంఈఐ, సీఈఐఆర్



దరఖాస్తులలో నమోదు చేసి దర్యాప్తు చేయగా మొత్తం 18 స్మార్ట్ ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. రికవరీ చేయబడిన స్మార్ట్ ఫోన్ల ఖరీదు రూ. ఐదు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న స్మార్ట్ ఫోన్లను తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కొరియర్ ద్వారా తెప్పించి బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. సెల్ ఫోన్ రికవరీ చేసిన క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బాబురావు ఇతర సిబ్బందిని ఏసీపీ కేవీపీ రాజు, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, మారయ్య ప్రశంసించి అభినందనలు తెలిపారు.

## చిన్న పిల్లలను అక్రమంగా అమ్ముతున్న ముఠా గుట్టు రట్టు చేసిన మేడిపల్లి పోలీసులు

ఘట్‌కేసర్ ప్రజా జ్యోతి మే 26: 23 రోజుల బాలికలను అమ్మకాని పెట్టిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళితే పిల్లల అమ్మకాల వ్యక్తి పిల్లల అమ్మకాలు ఏజెంట్గా ఉంటూ, సరోగసి, ఐవీఎఫ్ నుంచి, టెస్ట్ ట్యూబ్ బేబి నుండి అమ్మకాలకు పెట్టిన ఘటన కలకలం రేపింది. ఢిల్లీలో ఉంటూ మధ్యవర్తుల నుండి విజయవాడ గుంటూరు జిల్లాలకు ఇతర వ్యక్తుల నుండి తరలిస్తూ, రెండు లక్షల 50 వేల రూపాయలకు తెలిసిన వ్యక్తులకు అమ్మి, తను గుంటూరులోని నరసరావుపేట దగ్గర అమ్ముతుండగా, మేడిపల్లి పోలీసులు ఈ ముఠాలను పట్టుకోవడం జరిగింది. ఆ తరువాత గౌరవ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రవేశపెట్టి, చిన్నారికి డాక్టర్ చికిత్స అందించి, శిశు విహార్ కి తరలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బాలల సమితి సభ్యురాలు అర్చన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, విభాగం సభ్యులు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.



# సీనియర్ జర్నలిస్ట్ వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**మిర్యాలగూడ జర్నలిజం చరిత్ర లోనూతన అధ్యాయం**
**జర్నలిజం కమ్యూనికేషన్ రం గాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మధు**
**మిర్యాలగూడ తో మాతృ బంధ పేగు సంబంధం**
**మిత్ర సమూహసభ్యుల ఆనంద అభినందన హేళ**

హైదరాబాద్ మే 27 (ప్రజా జ్యోతి) జర్నలిజం కమ్యూనికేషన్ రం గాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వాకిటి మధుకు డాక్టరేట్ బిరుదు ప్రధానంజరిగింది. అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ (న్యూ యార్క్ ) వారు మీడియా, కమ్యూనికేషన్ రంగాలలో కృషి చేసిన జర్నలిస్ట్, రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్ లో జరిగి నయూనివర్సిటీ కార్యక్రమం లో వివిధ రంగాలలో నిష్ణాతులైన 10 మందికి గౌరవ డాక్టరేట్ లను,35 మందికి "భారత్ కే అన్మోల్" అవార్డులను తెలం గాణా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బ హూకరించారు. ఈ కార్య క్ర మంలోఆత్మీయ అతిథులు గా మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మి ఠాకూర్, యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. వాకి టి మధు గతంలోజర్నలిస్ట్ గా, ఆకాశవాణిలో సహాయ కార్య క్రమాల నిర్వాహకుడిగా, హైద రాబాద్ దూరదర్శన్ లో న్యూస్ రీడర్ గా, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యునిగా, ఎఫ్ డీ సీలో స్క్రిప్ట్ రైటర్ గా పనిచేశారు. గతంలో ప్రజా సంబంధాలపై రెండు పుస్తకాలను, భారతీయ సినిమా పై ఒక పుస్తకాన్ని రచించారు. ప్రస్తుతం వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుడిగా, భార త ప్రజా సంబంధాల సొసైటీ జా తీయసభ్యునిగా పనిచేస్తు ఉ న్నారు.

మిర్యాలగూడ తో మాతృ బంధ పేగు సంబంధం

మిర్యాలగూడ పట్టణానికి మధుకు విడదయరాని బంధం అదే మాతృ బంధ సంబంధం లో మిర్యాలగూడ పుట్టి పెరిగి న మధు విద్యాభ్యాసం మిర్యా లగూడ లోనే జరిగింది. విద్యాభ్యాసం అనంతరం మిర్యాలగూడ ఈనాడు రిపో ర్టర్ గా తొలిఅడుగులు వేశారు. జర్నలిజంపై మక్కువ జర్నలి జం రంగంలో ఉన్నత ప్రమా ణాలు, సమాజం పట్ల బాధ్యత తో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగారు. సమాచార అండ్ ఫిలిం కార్పోరేషన్ సంస్థలో ఉ ద్యోగిగా తన జీవన ప్రయాణా న్ని ప్రారంభించారు. మృదు స్వ భావి,సూక్ష్మ గ్రాహి చక్కనిహా తేట తెలుగు రచనలు స్క్రిప్టులతో ఉన్నతాధికారుల మెప్పుని పొం దారు. వాకిటి మధు చేవ్రాలు కంప్యూటర్ అక్షరాల వలె చక్క గా ఉంటాయి. ఆయన జర్నలి స్టుగా ఒక స్క్రిప్ట్ తయారు చేస్తే ఆ స్క్రిప్ట్ ఎవరు వేలెత్తి చూపే వారు కారు. వృత్తిలో నిబద్ధత తో అంచెలంచెలు గా ఎదుగు తూ ఫిలిం కార్పోరేషన్ డిపా ర్ట్మెంట్ మేనేజర్ గా పదోన్నతు లు పొందారు. సమాచార శాఖ లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్ర మాలహోవింట్రోస్ స్క్రిప్టులు ఈ యన చేతినుంచే ఎక్కువ శా తం జరిగాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నంది నాటకోత్సవాలు, నాటక నంది ఉత్సవాలను ని ర్వహించడంలో ఆయనకు ఆ యనే సాటి. ప్రభుత్వం ఏ బా ధ్యత ఒప్ప జెప్పినా చక్కగా వ్యవహారికంగా బాధ్యతా యు తంగా పనిచేస్తూ ఆ కార్యక్రమా న్ని దిగ్విజయం చేసేవారు. భార త ప్రధాని, విదేశీ ప్రధానులు హైదరాబాదు వచ్చిన సంద ర్భాల్లో వారి ప్రోగ్రాం, రిసీవింగ్ ప్రోగ్రామ్స్ తయారు చేయడం లో అందవేసిన చేయి. అదే ఆయన విజయాలకు మెట్లుగా నిలిచాయి. పదవీ విరమణ చేసిన జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో జరిగే ప్రజా సంబంధ పౌర సమ్మేళనాల్లో మధు పాత్ర అమోఘంగా ఉండేది. ఇటీవల కాలంలో అమెరికా ఇతర దేశా ల్లో కూడా పబ్లిక్ రిలేషన్ ఆఫీస ర్స్ సమ్మేళనాల్లో పాల్గొన్నారు.

పలువురుమిత్ర సమూహసభ్యుల ఆనంద అభినందన హేళ

తమ సన్నిహిత మిత్రుడు వాకి టి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం కావటం పట్ల మిర్యాల గూడ సీనియర్ జర్నలిస్ట్ మిత్రు లు చెన్నూరి అన్వేషి, మహ మూద్, చిట్యాల శ్రీనివాసరావు, హమీద్, దాసు,శ్రీనివాస్,అస్లాం తదితర మిత్రులు అభినంద నలు తెలియజేశారు.మధు కు జరిగిన సన్మానం మిర్యాల గూడ జర్నలిస్టు చరిత్రలో సువ ర్ణాధ్యాయమని వారు తమ అభినందన సందేశంలో పేర్కొ న్నారు.

# రాష్ట్ర రవాణా శాఖలో అవకతవకలు

- నాసిరకం చైనీస్ చిప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు
- రాహత్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి
- తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు
- సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్

శేరిలింగంపల్లి,మే27 (ప్రజాజ్యోతి): రాష్ట్ర రవాణా శాఖలో అవకతవకలు జరిగాయని,దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాహత్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి డిమాండ్ చేశారు. ఈ చర్య వల్ల మన భద్రతకు పెను ముప్పు వాటిల్లే ప్రమాదం



ఉందని తెలిపారు. కలర్‌ప్లాస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డులపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాహత్ కు పేరు లేని విజిల్ బ్లోయర్స్ లేఖ,మే 8వ తేదీ నాటి ఈ-మెయిల్ కాపీ ఆధారంగా తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమాజిగూడలోని హోటల్ మెర్క్యూరీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక విజిల్ బ్లోయర్ రవాణా శాఖ లోపల, వెలుపల అంశాలను లేఖ ద్వారా పంచుకున్నారన్నారు. లోతుల్లోకి వెళ్ళినప్పుడు.. ఇది ప్రజా ప్రయోజన అంశంగా గ్రహించామన్నారు. మనందరికి డ్రైవింగ్ లైసెన్స్,వాహన రిజిస్ట్రేషన్ వివరాలు ఉన్నాయన్నారు. ఈ డేటా మనల్ని ప్రమాదంలోకి నెట్టవచ్చని తెలిపారు. స్మార్ట్ కార్డ్ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్స్' మార్గదర్శకాలను ఉల్లంఘించి తెలంగాణ స్మార్ట్ కార్డ్ కోసం టెండర్ జారీ చేశారన్నారు. దీనిని ఒక కంపెనీకి అప్పగించిందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్‌లోని చిప్ భద్రత చాలా ముఖ్యమన్నారు. ఇటువంటి చిప్‌లు చాలా వరకు జర్మనీ, యూఎస్ఏ, కొరియాలోని తయారీదారుల నుంచి తీసుకుంటారన్నారు. మైక్రో ప్రాసెసర్‌లతో చిప్ ఒక ముఖ్యమైన భాగమన్నారు. ఇది డేటాను నిల్వ చేస్తుందన్నారు. చిప్‌లో ఏదైనా వ్యత్యాసం ఉంటే డేటా హ్యాకింగ్, డేటా ఉల్లంఘన,డేటా రాజీకి దారి తీస్తుందన్నారు. ఇది దేశానికే కాదని, ప్రజల అందరికి ముప్పు అన్నారు. 99 శాతం నేరాలు వాహనాల ద్వారా జరిగే నేరాలని, వాహన రిజిస్ట్రేషన్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారికి నేరం చేయడం సులభం అవుతుందని తెలిపారు.
స్మార్ట్ కార్డుల తయారీలో పాలుపంచుకున్న సంస్థ రవాణా శాఖతో స్కోస్టా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. కానీ కంపెనీకి చెందిన ఒక విజిల్ బ్లోయర్ చైనీస్ చిప్‌ని ఉపయోగించడంలోని వ్యత్యాసాన్ని నాతో పంచుకున్నారని తెలిపారు. రవాణాశాఖ అధికారులతో సమావేశమై విభేదాల గురించి చర్చించానన్నారు. దీనిపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు. మే 8, 2024న వారిని కలిసిన తర్వాత.. డిపార్ట్‌మెంట్ మొదట్లో దీనిని సీరియస్‌గా తీసుకుందన్నారు. అయితే, నా కాల్ లిఫ్ట్ చేయడం మానేశారన్నారు. మీడియాకు దగ్గరకు రావడం, ప్రజల దృష్టికి తీసుకురావడం తప్ప వేరే మార్గం లేకుండా పోయిందన్నారు. ఇందులో డేటా లీకేజీ, డేటా రాజీ, ఆర్థిక కుంభకోణం లేదా డిపార్ట్‌మెంట్ అధికారుల స్వార్థ ప్రయోజనాలు ఉండవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు.

# 'ఆధునిక భారతదేశ రూపశిల్పి'

### షాద్ నగర్ ఎమ్మెల్యే, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్"

### గాంధీభవన్లో ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

నందిగామ, మే 27(ప్రజాజ్యోతి): "మన మొదటి ప్రధానమంత్రి మరియు 'ఆధునిక భారత రూపశిల్పి' అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఆయన వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటం మన కర్తవ్యం అని, అనేక ఆర్థిక విధానాలు మరియు పారిశ్రామిక సంస్థల ద్వారా దేశాన్ని గొప్ప ఎత్తులకు నడిపించిన దార్శనికుడు,"అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్" పేర్కొన్నారు. భారత దివంగత ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ తో పాటు ప్రొఫెసర్ రాజ హర్షణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మహేష్ కుమార్ గౌడ్,జీవన్ రెడ్డి సునీతారావు, అజహరుద్దీన్, నరసింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సభలో ఎమ్మెల్యే శంకర్




మాట్లాడారు..
1889లో జన్మించిన నెహ్రూ భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేశారని అతను ఆగస్టు 1947 మరియు మే 1964 మధ్య ప్రధాన మంత్రిగా ఉన్నారన్నారు. అతను మే 27, 1964 న మరణించారని విచారం వ్యక్తం చేశారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సహకారం లేకుండా 21వ శతాబ్దపు భారతదేశాన్ని ఊహించలేమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం యొక్క నిర్భయ సైనికుడు, అతని ప్రగతిశీల ఆలోచనలు సవాళ్లు ఉన్నప్పటికీ భారతదేశం యొక్క సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధిని బలంగా నెహ్రూను ముందుకు నడిపించాయని అన్నారు. 'హింద్ కే జవహర్'కి నా వినయ పూర్వకమైన నివాళి " అని ఆయన అన్నారు.

# నిఫ్ట్ ఫ్యాషన్ కోర్సుకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు

హైదరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి) : పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల్లో ఒక అయోమయం ఉంటుంది.! ఏ కోర్సులో చేరాలని అందరూ బైపీసీ ఎంపీసీ, ఎంఇసి, సిఇసి, హెచ్ఈసి లేదా పాలిటెక్నిక్ అనే కొన్ని కోర్సులకు మాత్రమే శ్రద్ధ చూపిస్తూ ఉంటారు. ఇందులో ఏ కోర్సుల్లో చేరిన మళ్లీపై చదువులు చదివితేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులలో ఒక భయం కూడా ఉంటుందన్నారు. కొంతమంది విద్యార్థులకు ఏదైనా కొత్తగా ఆసక్తికరమైన విషయాలను నేర్చుకోవాలని ఉంటుంది అలాంటివారు చక్కగా ఒకేషనల్ కోర్సులను ఎంచుకోవచ్చు ఒకేషనల్ కోర్సు అంటే వృత్తి విద్(స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) కాబట్టి చదువులో కాస్త వెనుకబడిన విద్యార్థులు కూడా సులువుగా నేర్చుకోవచ్చు. ఈ ఒకేషనల్ కోర్స్ తోపాటు బ్రిడ్జి కోర్స్ ద్వారా మళ్ళీ డిగ్రీని కూడా యధావిధిగా చదువుకోవచ్చు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సు కాబట్టి మహిళలకు బాగా నచ్చేది ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ ఇందులో విద్యార్థులు కూడా చాలా శ్రద్ధ కనబరుస్తారు పదో తరగతి తర్వాత విద్యార్థు లు ఇంటర్ లాగానే ఈ రెండు సంవత్సరాల సీజీటీ కమర్షియల్ గవర్నమెంట్ టెక్నాలజీ అనే ఒకేషనల్ కోర్సు ఉంటుంది. ఈ కోర్సు యొక్క ప్రాముఖ్యత చాలా మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వల్ల చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రోత్సాహం అందడం లేదు ఈ సీజీటీ ఒకేషనల్ వృత్తివిద్య కోర్సును పూర్తిచేసిన వారికి అనేక రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నట్లు ముఖ్యంగా తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేయుటకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగాలకు మన రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు అనగా 20 ఏప్రిల్ 2017, 24 ఏప్రిల్ 2024 టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్లను జారీ చేసింది. వీరికి వేతనం కూడా పెద్ద మొత్తంలో అనగా 31,040 నుండి 92050 వరకు ఉంటుంది. అదే విధంగా మన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో(నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020) ని అనుసరించి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ ఒకేషనల్ ఎడ్యుకేషన్ కచ్చితంగా ఉండేలా చేశారు.




రోజురోజుకు ఈ ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులు చేసిన వారికి ప్రభుత్వ అవకాశాలతో పాటు అనేక ఉపాధి, ఫ్యాషన్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరిగిపోతున్నాయి. స్వయం ఉపాధి వారికీ కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ( మినిస్ట్రీ ఆఫ్ మీడియం అండ్ స్మాల్ ఇంట్రెప్రెనర్) ద్వారా పది లక్షల రుణాన్ని అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 2023 మార్చి 18 తారీఖున తెలంగాణలో కాకతీయ మరింత ఊతమిచ్చే మెగా టెక్స్టైల్ పార్క్ ని మంజూరు చేయడంతో ప్రత్యక్షంగా లక్ష ఉద్యోగాలు పరోక్షంగా రెండు లక్షల ఉద్యోగా అవకాశాలకు రూపకల్పన జరిగింది. ప్రస్తుతం ఉన్న ఈ ఫ్యాషన్ పోటీ ప్రపంచంలో ముఖ్యంగా మహిళల్లో పట్టణ, గ్రామీణ యువత స్వయంగా బోటిక్లను ప్రారంభించి వ్యాపారంలో రాణిస్తున్నారు. ఎలా చూసిన మార్కులతో సంబంధం లేకుండా 70 శాతం ప్రాక్టికల్స్ 30 శాతం థియరీతో సబ్జెక్టులు ఉంటాయి. కాబట్టి చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా ఈ కోర్సు ఎంచుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోగలుగుతారు. హైదరాబాదులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ డైరెక్టర్ కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ పూర్వం ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేసిన అనుభవంతో ఈ వృత్తి విద్య కోర్సుపై ప్రత్యేక శ్రద్ధతో కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ తెలిపారు. ఆసక్తి గలవారు ఫోన్ : 9030610033/ 9030610022/9030610055 నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం మంజూరు చేయండి సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి,మే27(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఇల్లు లేని నిరుపేదలు చాలి చాలనివేతనాలతో ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల చదువులు చదివించలేక ఇబ్బందులకు గురవుతున్న





పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని 2022లోఎమ్మార్వోకి.అర్హత కలిగిన వారి ఫోటో ఆధార్ కార్డు జాబితాతో కూడిన 1500 మంది లిస్టును ఇవ్వడం జరిగింది.గత .ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి సోషల్ ఎకనామికల్ సర్వే చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ. సోషల్ ఎకనామికల్ సర్వే చేయలేదు.తమరు సోషల్ ఎకనామికల్ సర్వే చేసి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ రామకృష్ణ కోరారు.ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాము.పేద ప్రజలకు.న్యాయం చేస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టి హెచ్ పి ఎస్ సహాయ కార్యదర్శి. కే వెంకటస్వామి. డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాసిం జట్టి శ్రీనివాస్ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి. డీఎస్పీఎస్ మండల కార్యదర్శి ఎస్ కొండల్, ఇజ్జత్ నగర్ శాఖ కార్యదర్శి ఎం వెంకటేష్. బి నారాయణ,కృష్ణ,చంద్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం మాత రమాబాయి అంబేద్కర్

### చేవెళ్ల మండల కేంద్రంలో మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి): బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ అని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి,ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మహేష్,చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. మాత రమా బాయి అంబేద్కర్ 89 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో



చేవెళ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ పూలే విగ్రహాల ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాత రమాబాయి అంబేద్కర్ ఒక త్యాగం, ఒక పోరాటమని, ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుందనేదానికి రమాబాయి జీవితం ఉదాహరణ అన్నారు. ఉన్నత చదువుల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళితే పిడకలు అమ్మి కుటుంబంతో పాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయికి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లలకు మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యపడలేదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కోసం జీవితకాల కష్టపడిందన్నారు. అంబేద్కర్ గొప్ప చదువులు చదవడానికి రామబాయి కృషి గొప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే మనం స్వేచ్ఛగా బ్రతుకుతునమన్నారు. రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు సుధాకర్, సభ్యులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# యువతే లక్ష్యంగా గల్ఫ్ ఏజెంట్ల మోసాలు

- మోసపోతున్న నిరుద్యోగులు - ఆర్థికభారంతో కుటుంబాల అవస్థలు
- కంపెనీ విసా పేరిట విసిట్ పై వంపిస్తూ మోసం - గల్ఫ్ దేశాల్లో అష్టకష్టాలు వడుతున్న యువకులు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 62 కేసులు నమోదు






**వేములవాడ, మే27 (ప్రజాజ్యోతి):** ఉత్తర తెలంగాణ మెట్టప్రాంతం కావడం.. సరైన నీటి వసతులు లేక వంటల దిగుబడి లేక. చేతిలో పనుల్లేక పైసల్లేక.. అప్పుల చేసి ఉపాధిబాటలో సప్త సముద్రాలు దాటి దేశం కానీ దేశానికి పొట్ట చేత బట్టుకుని కార్మికుడిగా వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించుకుందామంటే ఆదిలోనే నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు కొందరు నిరుపేదలు. పోలీసులు సోదాలు జరువుతున్నా మోసాలు ఆగడం లేదు. అనుమతి లేకుండా పలువురు వ్యాపారులు గల్ఫ్ ఏజంట్ల అవతారం ఎత్తి నిరుద్యోగ యువతను ముంచుతున్నారు. పట్టణాల్లో కార్యాలయాలను తెరిచి మోసాలకు పాల్పడుతున్నారు. నిరుద్యోగుల అవసరాలను ఆసరగా చేసుకొని ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎలాగైనా ఉపాధిపొందాలని భావించిన గ్రామీణ యువకులు నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోతున్నారు. విదేశాలకు వెళ్లి సరైన పని దొరకక ఎన్నో పాట్లు పడుతున్నారు. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వందల సంఖ్యలో నిరుద్యోగులు నకిలీ ఏజంట్ల మోసాలకు గురవుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మధ్యవర్తులతో రాజీ కుదురుస్తున్నారు.

**విజిట్ విసా.. కంపెనీ విసా**

ఇటీవల కాలంలో గల్ఫ్ కార్మికులే లక్ష్యంగా కొత్త మోసానికి తెరలేపారు కొందరు అక్రమార్కులు. తమ వద్ద మంచి కంపెనీ విసాలున్నట్లు, లక్షల్లో సంపాదించే అవకాశముందని ప్రచారం చేసుకుంటున్నారు. పెద్ద పెద్ద హెూటళ్లలో షేక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. లక్షల్లో డబ్బులు దండుకొని విదేశాలకు వంపుతున్నారు. కుపెనీ విసా పేరిట విజిట్ విసాపై అమాయకులను పంపిస్తున్నారు. తీరా గల్ఫ్ వెళ్లాక పనులు దొరకక, సరైన కంపెనీలో విసా రాకనానా అవస్థలు పడుతున్నారు. కొందరికి నకిలీ నిజాలు అంటగడుతుండగా, మరికొందరికి చెప్పిన పని నీసా ఒకటి ఉంటోంది. అక్కడికి వెళ్లిన తర్వాత ఇతర పనుల్లో ఇరికిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రూ. లక్షలు అప్పులు చేసి ఏడారి దేశాల్లో దిగిన నిరుద్యోగులు ఏజంట్ల మోసాలను గ్రహించి తిరిగి ఇక్కడికి రాలేక, అక్కడ పనిచేయలేక నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కొక్కరు సంవత్సరాల తరబడి ఇంటికి రాకుండా పనిచేస్తూ అప్పులు తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మరికొందరు గల్ఫ్లోనే తనువులు చాలిస్తున్న సంఘటనలు ఉన్నాయి. చివరి చూపు సైతం చూసుకోకుండా బాధిత కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి.

**3లక్షల వరకు ఖర్చు**

ఉత్తర తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాలైన యూఏఈ, సోది అరబియా, ఓమన్, బహెరన్, కువైట్, ఖతర్ దేశాలకు ఎక్కువగా వెళ్తుంటారు. అక్కడ నిర్మాణ రంగం, హెూటళ్లు, ఇళ్లలో పని మనుషులుగా, ప్యాకింగ్ విభాగాల్లో పనిచేస్తుంటారు. ఒక్కో విసాకు దేశాన్ని బట్టి రూ. 60 వేల నుంచి రూ. 3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఏజంట్లు తీసుకున్న డబ్బులకు ఎటువంటి రశీదులు, పత్రాలు ఇవ్వడం లేదు. దీంతో మోసాలకు గురైన సందర్భాల్లో నిరుద్యోగులు సొమ్మును రికవరీ చేసుకోలేక పోతున్నారు. కొందరు ఏజంట్లు అభ్యర్థుల పాస్పోర్టు, వీసా ధరఖాస్తుల్లో పుట్టిన తేదీ, నివాస, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు నకిలీని సమర్పించి మోసాలకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయి. ఇమిగ్రేషన్ చట్టం ప్రకారం మోసాలకు గురిచేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేస్తేనే అక్రమాలకు అడ్డుకట్టపడే అవకాశాలున్నాయి.

**లికమీషన్ల కోసం కక్కుర్తిలి**

గ్రామాల్లో గల్ఫ్ దేశాలకు వెళ్లాలనే యువతను ఆసరాగా చేసుకుని కొందరు ఎజెంట్ల అవతారం ఎత్తుతున్నారు. ట్రావెల్ కంపెనీల్లో మాట్లాడుకుని తమకు విదేశాలకు వెళ్లే వాళ్లను అప్పజెప్పుతామని, వారిచ్చే కమీషన్ కు కక్కుర్తి పడి యువతను మోసం చేస్తున్నారు. తమ వద్దవీసాలు ఉన్నాయని మంచి జీతం, ఓవర్టైమ్ వస్తుందని నమ్మబలికి పాస్పోర్టులు, కొంత నగదు అడ్వాన్స్ తీసుకుని కాలం వెల్లదీస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామానికి కనీసం ఇద్దరు నకిలీ ఏజంట్లు పనిచేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇతర దేశాల్లో ఉద్యోగాలకు వంపే ఏజెంట్లు ప్రవాస భారతీయ మంత్రిత్య శాఖ నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. పట్టణాలు, వల్లెలు తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోన కిలీ ఏజంట్లు పనిచేస్తున్నారు. వీరికింద సబ్జంట్లు సైతం పనిచేస్తూ కమిషన్లు పొందుతున్నారు. జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు, ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.

**నకిలీ ఏజెంట్లపై పీడీ యాక్ట్: అఖిల్ మహాజన్, ఎస్పీ, రాజన్న సిరిసిల్ల**

నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే సదరు ఏజెన్సీల రద్దుకు సిఫారసు చేయడంతోపాటు వారిపై సిడీయాక్ట్ పెట్టడం జరుగుతుందన్నారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందాలన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకునేందుకు గాను పోలీస్ శాఖని సంప్రదించవచ్చని సూచించారు.

## సకల ఏర్పాట్లు పూర్తిచేసి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

– భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

**లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్**



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -27:** లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు.సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ఎన్నికల కమిషనర్లు గ్యనేష్ కుమార్, డాక్టర్ సుక్ భీర్ సింగ్ సందు లతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఈవీఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తి బీరన్న స్వామికి మొక్కు చెల్లించిన వోడితల ప్రణవ్

- గ్రామ ప్రజలను సల్లంగా చూడాలని బీరన్నకుకి మొక్కలు
- నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మే27( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని మల్యాల,లక్ష్మాజీపల్లి గ్రామాలలో బీరన్న ఉత్సవాలలో భాగంగా వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ బీరన్నకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ కి స్థానికులు,మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి ప్రణవ్ బోనం ఎత్తి బీరన్న స్వామికి బోనం మొక్కు చెల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదేవతల పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండటంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఉంటుందని,గ్రామ దేవతల ఉత్సవాలు జరపడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఖనిలో ఘనంగా మాత రమాబాయి 89వ వర్ధంతి



**గోదావరిఖని, మే 27 (ప్రజా జ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రమాబాయి 89 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవవ్ లో జరిగిన కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం తన కుటుంబాన్ని బలిదానం చేశారన్నారు. రమాబాయి కష్టపడి పని చేయడం వల్లనే బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత చదువులు చదవడానికి అవకాశం లభించిందని ,రాజ్యాంగం రాసేందుకు వీలు కలిగిందన్నారు. రమాబాయి అంబేద్కర్ కు అన్ని వర్గాల ప్రజలు రుణపడి ఉన్నారన్నారు, రమాబాయి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని వారు పిలుపునిచ్చారు.తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ గాదం విజయనందు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పులిమోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య నూరి బాలాంకుస్ యోగ గురువు సుధాజీ,తెలంగాణ మాదిగ హక్కుల దండోరా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య,నీరటి శంకర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, పెరిక,రవి, పెద్దల్లి రామస్వామి కాసిపేట పోచం, ఉప్పులేటి పర్వతాలు, ఉప్పులేటి పవన్ కుమార్,బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రవికుమార్, మేకల రామస్వామి, బొంకూరి పవన్ కుమార్ సాయి పాల్గొన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాలపై మరింత అవగాహన అవసరం

– జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి, మే 27 (ప్రజాజ్యోతి) :** జూలై ఒకటి నుంచి అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొత్త చట్టాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై ఒకటి నుండి అమలులోకి రానున్నాయన్నారు. అందులో బాగంగా జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను, కొత్త, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం, చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అదనపు ఎస్పీ క్లుప్తంగా వివరించారు. కొత్త చట్టాల వర్తింపు మరియు నేరాలు, దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డీఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాప్‌లలో పోలీసులు తనిఖీలు

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- సీఐ అరిఫ్ ఖాన్ – ఏవో అనూష



**బీరుపూర్, మే 27 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండలం లోని కొల్వాయి నర్సింహులపల్లి, తుంగూర్ తదితర గ్రామాల్లో సీఐ అరిఫ్ అలీఖాన్ ఏవో అనూష ఫర్టిలైజర్ షాప్ లను తనిఖీలు చేశారు. ఫర్టిలైజర్ షాప్ లలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు తగిన మోతాదు రెట్లతో మాత్రమే విత్తనాలు మందులు విక్రయించాలని సూచించారు. రైతులకు అనుమానం వస్తే సంబంధిత వ్యవసాయ అధికారిణికి మరియూ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ తెలియజేశారు. అనంతరం మంగేల కొల్వాయి బీరుపూర్ తదితర గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు ఏవో ఎస్ఐ



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 27 :** పెర్టీ లేజర్ షాప్ నిర్వాహకులు రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే నిర్వాహకులపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగార్జున ఎస్సై ఓంకార్ యాదవ్ హెచ్చరించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మల్యాల పెగడపల్లి గ్రామాల్లో గల పెట్ లేజర్జాజర్ షాపులనువారు సోమవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారువీరి వెంట వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని మెడికల్ కాలేజ్ కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోండి

అసిస్టెంట్ లేబర్ అధికారికి డిహెచ్పిఎస్ వినతి



**గోదావరిఖని, మే 27 (ప్రజా జ్యోతి)** గోదావరిఖని మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిహెచ్పిఎస్ విజ్ఞప్తి చేసింది. సోమవారం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజా రత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్, రామగుండం నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, జిల్లా నాయకులు బోద్దుల రమేష్ పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి (ఏఎల్ఓ) రామ్మోహన్ కు డిహెచ్పిఎస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెల దినేష్, రాజారత్నం మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో ఎలాంటి భద్రత, రక్షణ చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాలు పోయే విధంగా కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నియంతలాగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పనులు చేస్తున్న ప్రదేశంలో కార్మికులకు సరైన పనిముట్లు వారికి ఎలాంటి భద్రత లేకుండా శ్రమదోపిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ప్రజల ప్రాణాలు పోయే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బుధవారం రోజున ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు నూతన బిల్డింగ్ నిర్మిస్తున్న మెడికల్ కళాశాల కాంట్రాక్టర్ ఎలాంటి భద్రత రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేస్తుండగా రావుల విజయ్ అతి పెద్ద గోతిలో పడి మృతి చెందితే, తమకు ఎలాంటి సంబంధం లేదని కంట్రాక్టర్ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిరుపేద దళితుడైన విజయ్ కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదని,ఉన్న కొడుకును పోగొట్టుకొని తల్లి దుఃఖ సాగరంలో ఉందని కాంట్రాక్టర్ మానవతా దృక్పథంతోనైనా నష్టపరిహారం ఇవ్వకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని, కాంట్రాక్టర్ పై హత్య నేరం కేసు నమోదు చేసి మృతి చెందిన విజయ్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ ను కోరారు. అసిస్టెంట్ లేబర్ అధికారి అసిస్టెంట్ లేబర్ అధికారి సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ చేసి మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేసేలాగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## రాజన్న సేవలో ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**వేములవాడ, మే 27, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు శేషవస్త్రం వారికి లడ్డు ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం చేశారు.

## నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించిన 'చిన్నా యాదవ్'

మల్కాజిగిరి, మే 26, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు ఆదివారం 139 డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్



లో గల నల్ల పోచమ్మ దేవాలయాన్ని కార్పొరేటర్ ఆశావహులు మండలి చిన్నాయాదవ్ సందర్శిం చారు. ఎమ్మెల్యే సహకా రంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.నవీన్ యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కవిత, డివిజన్ నాయకు లు బి.శ్రీధర్,లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, సాయికిరణ్ (చాచి), శ్రీధర్ మేరు, అనురాధ, క్రిస్టోఫర్, దేవాలయ కమిటీ సభ్యు లు అధ్యక్షులు టి.ఎన్. రాజు, ఉపాధ్యక్షులు కె. సాయికుమార్, పి.వెంక టేష్, జనరల్ సెక్రటరీ ఆర్.వేణుగోపాల్, సెక్రటరీ కె.శంకర్, వై.ఉమాపతి, కోశాధికారి మహేష్, ఆర్గ నైజర్ బి.నాగరాజు, పి. రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇంత దారుణం తరువాత
# ఇప్పుడు చర్యలా

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర యంత్రాంగంపై తమకు విశ్వాసం లేదని పేర్కొంది. అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈసందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడింది. 'మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూలు చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?' అని జస్టిస్ బైరెన్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్‌దేశాయ్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ



కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ.. ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు.ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమిషనర్లుగా పనిచేసినవారంతా ఈ విషాదానికి బాధ్యత వహించాల్సిందేనని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టీఆర్‌పీ గేమ్ జోన్ తమను సంప్రదించలేదంటూ ఆర్‌ఎంసీ తరఫు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో.. దీనికి ఓ వ్యక్తిని బాధ్యుడిని చేసేందుకు ప్రభుత్వం ముందుకురావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపంపై ధర్మాసనం స్పందిస్తూ..' కఠిన చర్యలు ఎవరు తీసుకుంటారని ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా.. ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడాన్నే వాళ్లు కోరుకుంటారు. ఆ తర్వాత యంత్రాంగాన్ని పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏం చేశారు. నెలలుగా కార్పొరేషన్ ఏం చేస్తోంది' అని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## మాజీమంత్రి యెర్నేని సీతాదేవి
# కన్నుమూత



మొదటిపేజీ తరువాయి..

విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. సీతాదేవి మృతిపట్ల తెదేపా అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యాశాఖ మంత్రి సీతాదేవి తనదైన ముద్రవేశారని చంద్రబాబు కొనియాడారు. ఆ తర్వాత సీతాదేవి బీజేపీలో చేరారు. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. యెర్నేని సీతాదేవి మాత్రమే కాకుండా ఆమె కుటుంబం కూడా రాజకీయ నేపథ్యం ఉన్నదే కావడం గమనార్హం. ఆమె భర్త నాగేంద్రనాథ్ ఆంధ్రప్రదేశ్ రైతాంగ సమాఖ్య, కొల్లేరు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా, కృష్ణా, గోదావరి, పెన్నార్ డెల్టా డ్రెయినేజీ బోర్డు సభ్యుడిగా పని చేశారు. నాగేంద్రనాథ్ ఏడాది క్రితం మరణించారు. నాగేంద్రనాథ్, సీతా దేవి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# నా ఫోన్ కూడా ట్యాప్‌చేశారు



మొదటిపేజీ తరువాయి..

సమయంలో తన ఫోన్ ట్యాప్ చేసి ప్రతి కదలికా తెలుసుకున్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని ఫోన్ ట్యాపింగ్ కేసులో అరస్టయిన రాధాకిషన్ వాగ్మూలం ఇచ్చారన్నారు. కేసీఆర్, ఎమ్మెల్యే సంజయ్‌కు నైతిక విలువలు లేవని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా కొనసాగే హక్కు సంజయ్‌కు లేదని.. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు అధికార యంత్రాంగాన్ని సైతం కేసీఆర్ దుర్వినియోగం చేశారని నర్సింగరావు అన్నారు. గెలుపే లక్ష్యంగా ఎన్ని అక్రమాలు చేయాలో చేసి ఇప్పుడు అడ్డంగా దొరికిపోయిన తర్వాత కేసీఆర్ బుకాయిస్తున్నారని మండిపడ్డారు. ట్యాపింగ్ చేసి రాధాకిషన్ దొరికిపోయిన తర్వాత ఆయన ఎవరో తెలియదంటూ కేసీఆర్ చెప్పడం హాస్యస్పదమన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి, మాజీ మంత్రి హరీష్‌రావుకు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు.

# మిర్యాలగూడలో 5 లక్షల విలువైన నకిలీ పత్తివిత్తనాలు పట్టివేత

## నకిలీ ల ముఠాలో నలుగురు అరెస్ట్, పరారీలో కీలక నిందితుడు

### వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మే 27, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాల ముఠా ఆగడాలకు పోలీసులు కళ్లెం వేశారు. వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా



దాడులు చేసి సుమారు 5 లక్షల విలువచేసే 260 కేజీల నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. సోమవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు నిందితుల వివరాలను వెల్లడించారు. ఈనెల 25వ తారీఖున ఈదులగూడ చౌరస్తా వద్ద ఆరు బస్తాలలో నకిలీ విత్తనాలను తరలించేందుకు సిద్ధంగా ఉన్నాడన్న పక్కా సమాచారంతో అక్కడికి చేరుకోవడంతో పోలీసులను చూసి సదరు వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. ఆవి నకిలీ విత్తనాలుగా ధ్రువీకరించిన వ్యవసాయ అధికారులు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు వదిలి వెళ్ళిన సంచిలో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం, శానంపూడి కి చెందిన లారీ డ్రైవర్ గంధ వల్ల శ్రీరంగ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడంతో నకిలీ విత్తన విక్రయ ముఠా సభ్యులైన మంచిర్యాల జిల్లా మందమర్రి




మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన గునుగుంట్ల వీర మణికంఠ అలియాస్ అయ్యప్ప, ముంద్రు మల్లికార్జున్ అలియాస్ అనిల్ చౌదరి, కోటా సాంబశివరావు ముఠాగా ఏర్పడి కొంతకాలంగా నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు జరుపుతున్నారని వారిని వాడపల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద కలుసుకునేందు వెళ్తున్నట్లు తెలుపగా వారిని కూడా అదుపులోకి తీసుకుని వారి వద్ద మరో 250 గ్రాముల నకిలీ పత్తి విత్తన ప్యాకెట్లను స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు. వీరందరిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు. వీరికి నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే కీలక నిందితుడు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా పొంగులూరు మండలం చదలవాడకు చెందిన పెండ్యాల జగదీశ్వరరావు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతన్ని త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి సుధాకర్, ఎస్సై మామిడి రవికుమార్, కానిస్టేబుళ్లు ఎస్ వెంకటేశ్వర్లు, జి హుస్సేన్, పి నాగరాజు, ఎం నరసింహ, ఎస్.కె తమీజుద్దీన్ లను ప్రత్యేకంగా అభినందించారు. వారికి జిల్లా ఎస్పీ చందన దీప్తి నగదు ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు–డిఎస్పీ**

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కె రాజశేఖర్ రాజు హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తామని, నకిలీ, బిల్లులు లేని, ప్రభుత్వ ధ్రువీకరణ లేని విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. నకిలీలపై ఎవరికి సమాచారం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ జి.సుధాకర్, ఎస్సై ఎం. రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త క్రిమినల్ చట్టాలు

- నల్సార్ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కొత్త క్రిమినల్ చట్టాలు
- మాజీ ఐజీ దామోదర్
- దర్యాప్తు ప్రక్రియలకు కాలపరి మితి
- ఐపిఎస్, డైరెక్టర్, సిడిటిఐ రాజశేఖర్

హైదరాబాద్ మే 27,( ప్రజా జ్యోతి) అందరికీ న్యాయం అందించ డం కోసం సమకాలీన, సాంకేతి కతలకు అనుగుణంగా పలు అంశాలను పొందుపరిచి జులై 1 నుంచి



దేశంలో అమలు కా నున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో పత్రికా సమాచార కార్యాలయం, హైదరాబాద్ ఆ ధ్వర్యాన పాత్రికేయ మిత్రుల కోసం, దేశంలో జులై 1 నుంచి అమలులోకి రానున్న 3 క్రిమిన ల్ చట్టాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు అదనపు డైరెక్టర్ జనరల్ (పిఐ బి) శృతి పాటిల్ అధ్యక్షత వహించారు.భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సా క్ష్యా అధినియం అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 150 ఏ ళ్ల నాటి బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో దేశంలో క్రిమి నల్ జస్టిస్ వ్యవస్థను బలో పేతం చేయడానికి ఉద్దేశించినవని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ శ్రీకృష్ణ దేవరావు తెలిపారు. భారత శిక్షా స్మృతి (ఐపీసీ) 1860, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ (సీఆర్పీసీ)1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 ల స్థానంలో ఈ మూడు చట్టాలు రా నున్నాయని ఆయన తెలిపా రు. పత్రికా సమాచార కార్యా






లయం (పీఐబీ) హైదరాబాద్ ఏర్పాటు చేసిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై నిర్వహిం చిన వార్తలాప్ – మీడియా వర్క్ షాప్ లో ప్రొఫెసర్ రావు మాట్లా డుతూ గత ఫిబ్రవరిలో భారత ప్రభుత్వం నోటిఫై చేసి, 2024 జూలై 1 నుంచి అమల్లోకి రాను న్న కొత్త క్రిమినల్ చట్టాలు శిక్ష కంటే న్యాయంపై దృష్టి సారిస్తా యని, బాధితుల కేంద్రీకృత న్యాయాన్ని నిర్ధారిస్తాయని చెప్పారు. విచారణను వేగవం తం చేయడం ద్వారా, అసమం జసమైన వాయిదాలను అరికట్టడం ద్వారా – సత్వర న్యా యం అందేలా చూడటానికి కాలపరిమితిని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సవరించిన క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి అనుగుణంగా నవీకరించబడ్డాయన్నారు.దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యల్లో భాగంగా కొత్తగా ప్రవే శపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూ డు క్రిమినల్ చట్టాలు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఉండనున్నాయని, ఈ చట్టాల పై అందరూ అవగాహన పెంచుకోవాలని మాజీ ఐజీ ఈ. దా మోదర్ అన్నారు. క్రిమినల్ చట్టాల మైక్రో నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణా త్మక ఉపయోగం చుట్టూ జరు గుతున్న నేరాల గురించి వివ రించారు. కొత్త చట్టాల్లో పేర్కొ న్న కమ్యూనిటీ సేవల శిక్షలు మనకు ఇంతకు పూర్వం పూర్తి గా తెలియనివని అన్నారు. వా డుకలో ఉన్న సాంకేతికతకు అనుగుణంగా ఈ మూడు క్రిమి నల్ చట్టాల్లో పలు కొత్త నిబం ధనలను చేర్చినట్టు చెప్పారు. ఈ చట్టాలు నేరస్తులకు శిక్ష వే యడం కంటే బాధితులకు న్యా యం అందించడంపైనే దృష్టి పెడతాయన్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయంపై సంఘటన స్థలం నుంచి స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు చేయవచ్చని, ఆ ఫిర్యాదు రికా ర్డు అవుతుందని చెప్పారు. నేర స్తులను విచారించేందుకు జ్యు డీషియల్ కస్టడీ కాలపరిమితి పెంచనున్నారని తెలిపారు. పెరి గిన సాంకేతికని నేరాల నియం త్రణకు ఉపయోగించుకోవాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల బా ధితులను గోల్డెన్ అవర్లో ఆస్ప త్రి లో చేర్చితే మరణాలను ని వారించవచ్చునన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ చట్టాల ద్వారా బాధితులకు న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం కలుగుందని చెప్పారు.ఈ చట్టాల వల్ల పరిధి తో సంబంధం లేకుండా సంఘ టనా స్థలం నుంచే ఫిర్యాదు చే సి ఇ–ఎఫ్ఐఆర్ పొందవచ్చున న్నారు. ఎన్.రాజశేఖర్, ఐ.పి.ఎస్, డైరెక్టర్, సిడిటిఐ కొత్త క్రిమినల్ చట్టాలలో చేసిన మార్పుల గురించి వివరించా రు. ముఖ్యంగా మహిళలు, పిల్లల హక్కులపై ఎక్కువ దృష్టి పెట్టడం, న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, కనీస శిక్ష భావన, చిన్న నేరాలకు శిక్షగా సమాజ సేవను ప్రవేశపెట్టడం వంటి ప్రధాన మార్పులను ఆ యన వివరించారు. అన్ని ద ర్యాప్తు ప్రక్రియలకు కాలపరిమి తి విధించారని, పదజాలాన్ని పునర్నిర్వచించారని, ఉదాహ రణకు 'చైల్డ్' అనే పదం ఇప్పు డు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని నిర్వచిస్తుందని ఆయన పేర్కొ న్నారు. రాజద్రోహాన్ని దేశద్రోహం గా మార్చారని ఆయన అన్నా రు. ఆర్థిక నేరాలు, సైబర్ నేరా లని వ్యవస్థీకృత నేరాలుగా వర్గీకరించినట్లు తెలిపారు. పత్రి కా సమాచార కార్యాలయ అద నపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ, పత్రికా సమాచార కార్యాలయం, ప్రభు త్వానికి సంబంధించిన సమా చారాన్ని మీడియా ద్వారా ప్రజ లకు అందించడంలో దాని పా త్రను వివరించారు. బాధిత వ్య క్తుల హక్కులను పరిరక్షించ డం, నేరాల విచారణను సమ ర్థవంతంగా నిర్వహించడానికి కొత్త క్రిమినల్ చట్టాలకు కేంద్ర ప్రభుత్వం మెరుగులు దిద్దినట్లు తెలిపారు. దేశ నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందు కు జులై 1 నుంచి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి 1860), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్ పిసి) 1973, ఇండియన్ ఎవిడె న్స్ యాక్ట్ 1872లను కొత్త అం శాలతో రూపొందించి కేంద్ర ప్ర భుత్వం అమలు చేయనున్న ట్లు తెలిపారు.

# కారేజ్ ఖాతా భూమిపై కన్నేసిన బడా రియల్టర్లు

- కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేసే యత్నం
- సర్వేనెంబర్ 144లో బినామీల పేరుతో యధేచ్ఛగా కాజేసి.. రిజిస్ట్రేషన్లు
- కారేజ్ ఖాతా భూమి కబ్జా చేస్తే ఊరుకోం
- మా గ్రామానికి ఆనుకుని ఉన్న భూమిని కాపాడండి
- గ్రామ ప్రజల ఆవేదన.. అడ్డుకున్న గ్రామస్తులు
- రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజల ఆరోపణ



మనోహరాబాద్,మే 27 ( ప్రజా జ్యోతి
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో 144 సర్వే నంబర్ గల భూమి 11 ఎకరాల 37 గుంటలు కారిజ్ ఖాతా బంజరు భూములు నాడు గ్రామ పెద్దలు గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో లావుని పట్టగా ఈసర్వే నంబర్ ను పేదలందరికే ఉపయోగ పడుతుందని గ్రామస్తులు అన్నారు. సర్వేనెంబర్ 144 గల భూమిలో అక్రమ ప్రహరీ గోడ నిర్మాణం చేస్తుంటే మహిళలు పెద్ద ఎత్తున



ధర్నాకు దిగారు. మనోహరబాద్ మండలం ఇండస్ట్రీ ఏరియా కావడంతో భూములకు రెక్కలు వచ్చి కోట్లలో విలువ పలుకుతూ ఉండడంతో దీని దృష్టిలో పెట్టుకొని కొందరు స్థానిక రిటైర్మెంట్ వీఆర్వో కన్ను పడింది చదును చేసి చుట్టూ ప్రహరీ గోడను అక్రమంగా నిర్మాణం చేయడం జరిగింది. సోమవార గ్రామంలోని మహిళలు పురుషులు అందరూ144 సర్వేనంబర్ 11 ఎకరాల 37గుంటలు స్థలంలోకి వచ్చి ఏర్పాటుచేసిన ప్రహరీ గోడను గుణపాలతో పూర్తిగా కూల్చివేశారు మనోహరాబాద్ మండల ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈస్థలం ఆనాడు మా గ్రామ పెద్దలు కారిజ్ ఖాతగా ఉన్న దీనిని గ్రామం కోసం వాడుకోమని తెలిపారని దీని కొందరు ఫేక్ పట్ట డాక్యుమెంట్ తయారు చేసుకొని బినామీల పేరుతో భూ



రిజిస్ట్రేషన్ చేసి ఇది మాదే అని ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకుంటామని గ్రామస్తులను బెదిరింపులకు గురిచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రాకుండా ఎవరు వచ్చిన వారికి చేతులు తడుపుతూ పక్కదారి పట్టిస్తున్నారని ఇట్టి విషయంలో మెదక్ జిల్లా కలెక్టర్ కు గతంలో ఫిర్యాదు చేశామని కలెక్టర్ వెంటనే స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుని గ్రామంలోని సర్వే నంబర్ 144 లో గల భూమి ని కాపాడాలని గ్రామ ప్రజలందరూ అప్పటి జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం గ్రామంలో మహిళలు భారీ ఎత్తున ధర్నాకు దిగి ప్రహరి గోడను కూల్చుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

# 2వేల మంది సజీవసమాధి

మొదటిపేజీ తరువాయి..

ఉండటంతో.. పెను ప్రమాదం నుంచి తప్పించుకోలేకపోయారు. భవనాలు కుప్పకూలాయి. ఈ విధ్వంసం ఆ దేశ ఆర్థిక జీవనరేఖపై పెను ప్రభావాన్ని



చూపింది. అక్కడ పోర్గెరా మైన్ కి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా బ్లాక్ అయినట్లు అధికారులు వెల్లడించారు. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టడం కూడా ప్రమాదకరంగా ఉందని చెప్పారు. ఘోర విపత్తును ఎదుర్కొన్న తమకు అందరూ సహాయ, సహకారాలు అందించాలని సైన్యం, ప్రజలను కోరింది ప్రభుత్వం. పాపువా న్యూ గినియాలో పరిస్థితి గురించి అంతర్జాతీయంగా అందరికీ తెలిసేలా చెప్పాలని, ఇది ఆదుకోవాల్సిన సమయమని పేర్కొంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967